teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 99 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 3 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్రంలో మరో ఐదు ప్రైవేటు వర్సిటీలకు గ్రీన్ సిగ్నల్

### ఎట్టకేలకు గెజిట్ రిలీజ్ చేసిన సర్కార్




తెలంగాణ బ్యూరో, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్ ): ఎట్టకేలకు మరో ఐదు ప్రైవేటు వర్సిటీలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. నిక్ మార్ కన్ స్ట్రక్షన్ వర్సిటీ (శామీర్ పేట), ఎంఎన్ఆర్ వర్సిటీ (ఫసల్ వాడీ, సంగారెడ్డి), గురునానక్ వర్సిటీ (ఇబ్రహీంపట్నం), శ్రీనిధి వర్సిటీ (ఘట్ కేసర్), కావేరీ వర్సిటీ (గౌరారం, వరంగల్) కి అప్పటి గవర్నర్ సీపీ. రాధాకృష్ణన్ గత నెల మొదటి వారంలోనే ఆమోదం తెలిపారు. దీనికి సంబంధించిన గెజిట్ ను తాజాగా గవర్నమెంట్ లా సెక్రటరీ తిరుపతి రిలీజ్ చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఆయా వర్సిటీల్లో అడ్మిషన్లు చేసుకునేందుకు త్వరలోనే ప్రభుత్వం అధికారికంగా జీవో రిలీజ్ చేయనున్నది.

## హైదరాబాద్ 4.0 అభివృద్ధికి ప్రణాళికలు

బిల్డర్లు నేతలుగా మారితే ప్రత్యర్థులుగానే చూడాల్సి వస్తది

మరో ఏడాదిలోగా మాస్టర్ ప్లాన్ 2050

రీ ఇమాజినింగ్ కార్యక్రమంలో సీఎం వాఖ్యలు



హైదరాబాద్, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ 4.0 అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మరో ఏడాదిలోగా మాస్టర్ ప్లాన్ 2050ని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. బిల్డర్లు రాజకీయ నాయకులుగా మారితే తాము వారిని ప్రత్యర్థులుగానే చూడాల్సి వస్తుందని, వ్యాపారాలు మాత్రమే చేస్తే ప్రభుత్వం వారికి సహకరిస్తుందని స్పష్టం చేశారు. క్రెడాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రీ ఇమాజినింగ్ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. పాలకులు, ప్రభుత్వాలు

మిగతా 2 లో

## ధరణి సాఫ్ట్ వేర్‌తో గత ప్రభుత్వ దారుణాలు ఎన్నో

అసైన్డ్ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకుంది

గత ప్రభుత్వపై మంత్రి సీతక్క తీవ్ర ఆరోపణలు

అసెంబ్లీలో ధరణి సైట్ పై చర్చ



హైదరాబాద్, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో భూ రికార్డుల కోసం తీసుకువచ్చిన ధరణి సాఫ్ట్ వేర్ తో అసైన్డ్ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకుందని మంత్రి సీతక్క ఆరోపించారు. అసెంబ్లీలో శుక్రవారం ధరణి సైట్ పై చర్చ జరిగింది. ధరణిలో జరిగిన తప్పుల కారణంగా అధికారులపై దాడులు జరిగాయన్నారు సీతక్క. రైతులు ధరణి అంటేనే భయపడుతున్నారని ఆమె అన్నారు. గ్రామాల్లోకి వెళ్తే ధరణి ఎప్పుడు మార్చుతారని రైతులు అడుగుతున్నారని సీతక్క అసెంబ్లీలో చెప్పారు. ధరణితో మళ్లీ కొందరి చేతుల్లోకే భూమి వెళ్తోందన్నారు సీతక్క. ధరణి పేరుతో పేద రైతుల భూములు గుంజుకొని, వారికి అన్యాయం చేశారని మంత్రి సీతక్క అన్నారు. ల్యాండ్ సీలింగ్

మిగతా 2 లో



## టీచర్ల చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు ఉంది

ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు పడేలా చూసే బాధ్యత నాదే

టీచర్లతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు కోరిన సీఎం

టీచర్లతో ఎల్బీ స్టేడియంలోని సమావేశం సీఎం రేవంత్ వాఖ్యలు

హైదరాబాద్, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్): వేలాది మంది టీచర్ల చేతుల్లోనే తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ, స్థానిక సంస్థల టీచర్లతో ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రొఫెసర్ కోదండరామ్‌ను కోరి ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయించామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను కలవాలని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని రేవంత్ తెలిపారు. తెలంగాణ భవిష్యత్తు ఎక్కడుందని అడిగితే ఎల్బీ స్టేడియంలో ఉందని చెప్తానని, వేలాది

మిగతా 2 లో

# జాబ్ క్యాలెండర్‌తో ఇక ఉద్యోగాల జాతర

## జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

ఏయే ఉద్యోగాలు.. ఎప్పుడు భర్తీ వంటి అంశాలకు స్పష్టత

గ్రూప్-1 అక్టోబర్, గ్రూప్-2ను డిసెంబర్, గ్రూప్-3 నవంబరుల్లో

అసెంబ్లీలో ప్రకటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి



**తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో శుక్రవారం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించింది. ఈ సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేశామని చెప్పారు. కొత్త నోటిపికేషన్, ఉద్యోగాల భర్తీకి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.**

హైదరాబాద్, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్): వరుస పోటీ పరీక్షలతో అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. పరీక్ష సరిగా నిర్వహించలేకపోవడంతో 2 సార్లు గ్రూప్ 1 రద్దు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. గ్రూప్ 2 పరీక్షను ఆగస్ట్ నుంచి డిసెంబర్‌కు మార్చామని ఆయన గుర్తుచేశారు. అభ్యర్థుల కోరిక మేరకు గ్రూప్ - 2 వాయిదా వేశామని చెప్పారు. గత పాలనలో

మిగతా 2 లో





## ప్రజా భవన్ ముందు జీఓ 46 బాధితుల నిరసన

### సమస్య పరిష్కారం అయ్యేవరకు కదిలే ప్రసక్తే లేదు : బాధితులు

జీవో 46 రద్దుకు పగలు.. రాత్రి కొనసాగుతున్న నిరసన

ఎన్నికల హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ సక్రమంగా నిర్వహించేందుకు జారీ చేసిన జీవో నంబర్ 46ను రద్దు చేయాలని

మిగతా 2 లో

## మంత్రి పొన్నం వ్యాఖ్యలపై స్పందించిన కేటీఆర్

అసెంబ్లీ నిర్వహణ సమయంలో ఎలాంటి వీడియోలు తీయలేదు

చట్టపరమైన చర్య తీసుకోవాలన్నా తీసుకోవచ్చు



హైదరాబాద్, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్): ప్రతిపక్ష సభ్యులు అసెంబ్లీలో వీడియోలు తీశారని మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. అసెంబ్లీ నిర్వహణ

మిగతా 2 లో




## వీఆర్వో వ్యవస్థ పుణరాలోచనలో ప్రభుత్వం

వీఆర్వోలను జేఆర్వోలుగా మార్పు చేయనున్నట్టు సమాచారం

రెవెన్యూ వ్యవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం అడుగులు

గ్రామ స్థాయిలో సమస్యలు ఉత్పన్నమే కారణం..?

తెలంగాణ బ్యూరో, ఆగష్టు (తీన్మార్ న్యూస్): రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో గతంలో ఉన్నటువంటి వీఆర్వోలను మళ్ళీ నియమించబోతోంది. అయితే ఈ వీఆర్వోలను ఇపుడు జేఆర్వో (జూనియర్ రెవెన్యూ ఆఫీసర్) లుగా పేరు మార్పు చేయనున్నట్టు సమాచారం. 2020 అక్టోబర్‌కు ముందు రాష్ట్రంలో దాదాపు 25,750 వీఆర్వో, రెవెన్యూ సహాయకులు

మిగతా 2 లో

## నీట్ యూజీ లీకేజీపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

తక్షణమే లోపాలను సరిదిద్దుకోవాలని సూచనలు

ప్రామాణిక ఆపరేటింగ్ విధానంపై కె.రాధాకృష్ణన్ కమిటీ సూచనలు



న్యూ ఢిల్లీ, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్): నీట్ యూజీ 2024 పరీక్ష క్వశ్చన్ పేపర్ లీకేజీ వ్యవహారంలో సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షను రద్దు చేయాల్సిన అవసరం

మిగతా 2 లో



## రాష్ట్రపతి భవన్‌లో రెండు రోజుల గవర్నర్ల సదస్సు

### సదస్సుకు అధ్యక్షత వహిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### సదస్సుకు హాజరుకానున్న అన్ని రాష్ట్రాల గవర్నర్లు

న్యూ ఢిల్లీ, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్: శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో రెండు రోజుల గవర్నర్ల సదస్సు ప్రారంభమైంది. అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము సదస్సుకు అధ్యక్షత వహిస్తున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షతన జరుగుతున్న మొదటి గవర్నర్ల సమావేశం ఇది. ఈ సదస్సుకు అన్ని రాష్ట్రాల గవర్నర్లు హాజరవుతున్నారు. ఈ సదస్సుకు ఉపాధ్యక్షుడు జగదీప్ ధన్‌ఖర్, ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ధర్మేంద్ర ప్రధాన్, అశ్విని వైష్ణవ్, డాక్టర్ మన్సుఖ్ మాండవ్య సహా పలువురు కేంద్రమంత్రులు హాజరవుతున్నారు. సోషల్ మీడియా పోస్ట్‌లో, శ్రీ మోదీ ఈ ఉదయం గవర్నర్ల సమావేశానికి హాజరయ్యారు. గవర్నర్‌లు ఎలా అభివృద్ధిని ప్రోత్సహిస్తారో మరియు సమాజానికి ఎలా సేవ చేయాలనే దానిపై తాము చర్చించిన

మిగతా 2 లో

## ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ఒక జోక్ క్యాలెండర్

శాసనసభ చరిత్రలో ఈరోజు బ్లాక్ డే

ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు..?

విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసింది

తీవ్ర ఆరోపణలతో ప్రభుత్వంపై మండిపడ్డ మాజీ మంత్రి హరీష్ రావు



.. వివరాలు 2లో

## గన్ పార్క్ వద్ద ఎమ్మెల్యేల ఆందోళనతో ఉద్రిక్త పరిస్థితులు

### అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ పేరిట మోసమంటూ ఆందోళన

### పోలీసులు, కేటీఆర్ మధ్య నెలకొన్న వాగ్వాదం

హైదరాబాద్, ఆగష్టు 02 (తీన్మార్ న్యూస్): గన్ పార్క్ వద్ద ఎమ్మెల్యేలు చేపట్టిన ఆందోళనలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జాబ్ క్యాలెండర్ పేరిట నిరుద్యోగులను అసెంబ్లీ సాక్షిగా మోసం చేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు

మిగతా 2 లో



# జాబ్ క్యాలెండర్‌తో ఇక ఉద్యోగాల జాతర

**మొదటి పేజీ తరువాయి**

పోటీ పరీక్షలు గందరగోళంగా మారాయని విమర్శించారు. కాగా ఈ జాబ్ క్యాలెండర్ లో ఏయే ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేయాలనే విషయాలను క్యాలెండర్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసే నెల, పరీక్షలు ఎప్పుడు నిర్వహించాలనే వివరాలతో పాటు నియామకాలు నిర్వహించే ఏజెన్సీ, ఉద్యోగానికి కావాల్సిన అర్హతల గురించి అందులో పొందుపర్చారు. ఈ మేరకు జాబ్ క్యాలెండర్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రకటించారు.






**ఏ నోటిఫికేషన్ ఎప్పుడు అనే వివరాలు:**

- అక్టోబర్‌లో గ్రూప్ మెయిన్స్ నవంబర్‌లో గ్రూప్ 3
- ల్యాబ్ టెక్నిషియన్, నర్సింగ్ ఆఫీసర్ తదితర పోస్టులకు సెప్టెంబర్‌లో నోటిఫికేషన్, నవంబర్‌లో పరీక్ష
- వాయిదా వేసిన గ్రూప్ 2 పరీక్షను డిసెంబర్‌లో నిర్వహణ.
- ట్రాన్స్ కో ఇంజినీర్ల పోస్టులకు అక్టోబర్‌లో నోటిఫికేషన్, జనవరి 2025లో పరీక్ష.
- గెజిటెడ్ కేటగిరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ ఉద్యోగాలకు అక్టోబర్‌లో నోటిఫికేషన్, జనవరి 2025లో పరీక్ష.
- నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్, జనవరిలో పరీక్ష.
- గ్రూప్1 కోసం అక్టోబర్‌లో నోటిఫికేషన్, 2025 ఫిబ్రవరిలో ప్రిలిమినరీ నిర్వహణ.
- గెజిటెడ్ స్కేల్ ఆఫీసర్ల నియామకం కోసం జనవరి 2025న నోటిఫికేషన్, ఏప్రిల్‌లో పరీక్ష.
- టీచర్ల నియామకం కోసం డీఎస్సీ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్, ఏప్రిల్‌లో నియామక పరీక్ష.
- ఫారెస్టు బీట్ ఆఫీసర్ల కోసం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్, మేలో పరీక్ష.
- ఏప్రిల్‌లో టెట్ నోటిఫికేషన్, జూన్‌లో పరీక్ష నిర్వహణ.
- జూలైలో గ్రూప్ 1 మెయిన్స్ ఎగ్జామ్.
- పోలీసు శాఖలో ఎస్సై సివిల్ పోస్టులకు ఏప్రిల్‌లో నోటిఫికేషన్, ఆగస్టులో పరీక్షలు.
- పోలీసు కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ వేసి ఆగస్టులో పరీక్షలు.
- డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇతర అకాడమిక్ పోస్టులకు జూన్‌లో నోటిఫికేషన్, సెప్టెంబర్‌లో భర్తీ.
- డిగ్రీ లెక్చరర్లు తత్సమాన పోస్టులకు జూన్‌లో నోటిపికేషన్, సెప్టెంబర్‌లో నియామక పరీక్ష.
- గ్రూప్–2 పోస్టులకు మేలో నోటిఫికేషన్, అక్టోబర్‌లో పరీక్షలు.
- గ్రూప్ 3 పోస్టులకు జూలైలో నోటిఫికేషన్, నవంబర్‌లో పరీక్ష.
- ఇతర ఎగ్జిక్యూటివ్ కేడర్ పోస్టులకు జులైలో నోటిఫికేషన్, నవంబర్‌లో పరీక్ష.

## హైదరాబాద్ 4.0 అభివృద్ధికి ప్రణాళికలు



**మొదటి పేజీ తరువాయి**

మారినా చారిత్రక హైదరాబాద్ నగర అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలను కొనసాగించారన్నారు. అందుకే ప్రపంచంలోనే హైదరాబాద్ నగరానికి గుర్తింపు వచ్చిందన్నారు. ఫార్మా రంగంలో హైదరాబాద్ దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. 1965లో పాలకులు తీసుకున్న నిర్ణయాల ఫలితాలను మనం ఇప్పుడు అనుభవిస్తున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేసిన ప్రాంతం బ్యాగరి కంచె అని అన్నారు. ఆ పేరు పలకడానికి కొందరు ఇబ్బంది పడొచ్చు అన్నారు. కానీ ఒకప్పుడు బంజారా హిల్స్ ను కూడా అలాగే అనుకునేవారని తెలిపారు. మరో నాలుగైదేళ్లలో బ్యాగరి కంచె గురించి గొప్పగా చెప్పుకునే స్థాయికి అభివృద్ధి చేస్తామన్నారు. మూసీ రివర్ డెవలప్ మెంట్ తో పెట్టుబడులంటే హైదరాబాద్ గుర్తొచ్చేలా చేస్తామన్నారు.

## ధరణి సాఫ్ట్ వేర్ తో గత ప్రభుత్వ దారుణాలు ఎన్నో

**మొదటి పేజీ తరువాయి**

యాక్ట్‌కు తూట్లు పొడుస్తున్నారని ఆమె అన్నారు. ధరణి సమస్యలతో రైతులు రోడ్డున పడ్డారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ లా తొందరపడి తప్పులు చేయమన్నారు. ధరణిని రద్దు చేసి, దానిలోని మంచి విషయాలు ఉంటే స్వీకరిస్తామని అన్నారు. హైదరాబాద్ లో వక్ఫ్ బోర్డ్ భూములు వేల ఎకరాలు కబ్జాకు గురైందని అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు.

## మంత్రి పొన్నం వ్యాఖ్యలపై స్పందించిన కేటీఆర్

**మొదటి పేజీ తరువాయి**

సమయంలో మేం ఎలాంటి వీడియోలు తీయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజల భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను హరించేలా చట్టాలు వస్తున్నాయి. కేంద్రం తీసుకొస్తున్న కొన్ని చట్టాల వల్ల పోలీసు రాజ్యం వచ్చే ప్రమాదం ఉందని కొన్ని సవరణలు తీసుకువస్తే బాగుంటుందని సూచించాం తప్ప ఇంకో మాట మాట్లడలేదు. వారు (మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఉద్దేశించి) ఇంకో మాట అన్నారు. అక్కడ్నుంచి వీడియోలు తీశారని మా వైపు నుండి అలాంటిది ఏమీ జరగలేదు అని కేటీఆర్ తెలిపారు. ఇక్కడ కెమెరాలు అన్ని స్పీకర్ ఆధీనంలోనే ఉంటాయి. మీరు కావాలంటే మొత్తం చెక్ చేయండి మా వల్ల జరిగిందా.. ఇక్కడున్న కెమెరాలు నడుపుతున్న ఏజెన్సీ వల్ల జరిగిందా చెక్ చేసుకోండి. ప్రభుత్వం చట్టపరంగా ఏమైనా చర్య తీసుకోవాలన్న తీసుకోవచ్చు అని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రధాని నుంచి సీఎంలు, మాజీ సీఎంలు, ఎమ్మెల్యేలు, స్పీకర్ల మీద వ్యక్తిత్వ హననం చేసే కార్యక్రమం జరుగుతుంది. దీనికి ఎవరు అతీతులు కాదు. నెహ్రూ పాలన నుంచి ఇప్పటి వరకు జరుగుతూనే ఉన్నాయి. అందరం బాధితులమే అని కేటీఆర్ తెలిపారు.

## టీచర్ల చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు ఉంది

**మొదటి పేజీ తరువాయి**



మంది ఉపాధ్యాయుల చేతుల్లో తెలంగాణ భవిష్యత్తు ఉందని రేవంత్ అన్నారు. పిల్లల భవిష్యత్తును తల్లిదండ్రులు టీచర్ల చేతిలో పెట్టారని అన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన భాద్యత టీచర్లపై ఉందని తెలిపారు. టీచర్ల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. టీచర్లకు అందుబాటులో ఉండాలని మంత్రులు, అధికారులకు ఆదేశాలు జారీ చేశానని రేవంత్ అన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు పడేలా చూసుకునే బాధ్యత తనదేనని అన్నారు. ఈ సమావేశంలో ఎలాంటి రాజకేకీయ ఉద్దేశం లేదని వెల్లడించారు.

## ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ఒక జోక్ క్యాలెండర్

హైదరాబాద్, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): శాసనసభ కౌరవ సభగా మారిందని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ఒక జోక్ క్యాలెండర్ అని, విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ దగా చేసిందన్నారు. శాసనసభ చరిత్రలో ఈరోజు బ్లాక్ డే అన్నారు. మహిళలు, రైతులు, విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. తెలంగాణ భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారని, ఎన్నికల ప్రచారంలో చెప్పారని, నిరుద్యోగ యువతకు బస్సులు పెట్టి గ్రామాలు తిప్పి ప్రచారం చేసుకున్నారన్నారు. గద్దెనెక్కినంక విద్యార్థులను మరచిపోయారని ధ్వజమెత్తారు. మొదటి క్యాబినెట్ లోనే జాబ్ క్యాలెండర్ అని, 8 నెలల తర్వాత ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌లో ఏమైనా ఉన్నదా.. అంటే అందులో ఏమీ లేదన్నారు. అసెంబ్లీలో స్టేట్మెంట్ ఇస్తే ఎవరు ఇచ్చారు అనేది ఉంటుందని, కానీ పేరు లేదు, సంతకం లేదు, ఒక చిత్తు కాగితం లాగా ప్రకటించారని అన్నారు. చర్చ కూడా లేకుండా ఉప ముఖ్యమంత్రి చదివి పారిపోయారన్నారు. లక్షలాది మంది యువతీయువకుల కంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటదా? అని ప్రశ్నించారు. చర్చ చేయమంటే ఎందుకు పారిపోయారని, దమ్ముంటే మాట్లాడాలి కదా అని నిలదీశారు. మాట్లాడే ముఖం లేదు కాబట్టి దానం నాగేందర్ కు మైక్ ఇచ్చి మాట్లాడే ప్రయత్నం చేశారన్నారు. మిమ్మల్ని వదిలి పెట్టబోమని, నిరుద్యోగుల తరుపున బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని వెల్లడించారు. అభయ హస్తం మానిఫెస్టోలో చెప్పినవి ఒక్కటీ అమలు చేయలేదన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు లేవు, నిరుద్యోగ భృతి లేదు అన్నారు. రేవంత్ రెడ్డి గన్ మెన్ లేకుండా అశోక్ నగర్, ఉస్మానియా యూనివర్సిటీకి రండి... మీరు ఉద్యోగాలు ఇచ్చింది నిజమే అయితే దమ్ముంటే రావాలని సవాల్ చేశారు. ఏ టైం చెబుతారో, డేట్ చెబుతారో చెప్పండి వస్తానన్నారు. ఎన్ని రోజులు దాక్కుంటారు.. ఎన్ని రోజులు తప్పించుకుంటారని నిలదీశారు. యువతకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ నీ క్రెడిబులిటీ ఏంటి, నువ్వు రా సమాధానం చెప్పు లేకుంటే నిరుద్యోగుల యువతతో ఏఐసీసీ కార్యాలయానికి వస్తామని, అక్కడికి వచ్చి నిలదీస్తామని హెచ్చరించారు.సభలో ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇది ఉద్యమాల గడ్డ, దబాయింపులకు తావు లేదు... మమ్మల్ని బెదిరింపులు ఏం చేయవు అని పేర్కొన్నారు.

## ప్రజా భవన్ ముందు జీఓ 46 బాధితుల నిరసన



**మొదటి పేజీ తరువాయి**

శుక్రవారం హైదరాబాద్‌లోని జ్యోతిరావు పూలే ప్రజాభవన్ వద్ద బాధిత అభ్యర్థులు మధ్యాహ్నం నుంచి నిరసన తెలియజేశారు. రాత్రి అవుతున్న కూడా ప్రజా భవన్ ముందు అభ్యర్థులు నిరసన కొనసా సాగించారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని అభ్యర్థులు తేల్చి చెబుతున్నారు. మంత్రుల చుట్టూ తిరిగి తిరిగి తమకు ఓపిక నశించి పోయిందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమకు హామీ ఇచ్చిందని, హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం గతంలో ఉద్యోగ భర్తీల విషయంలో జీవో 46ను జారీ చేసిందని గుర్తు చేశారు. దీని వల్ల తమకు అన్యాయం జరుగుతోందని, వెంటనే జీవో నెంబర్ 46 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు బాధితులకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు.

## రాష్ట్రపతి భవన్‌లో రెండు రోజుల గవర్నర్ల సదస్సు

**మొదటి పేజీ తరువాయి**

ఒక ముఖ్యమైన వేదిక ఇది అని ప్రధాన మంత్రి అన్నారు. నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ మరియు సీఈఓ మరియు పిఎంఓ మరియు హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని క్యాబినెట్ సెక్రటేరియట్ నుండి ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొంటారు. కాన్ఫరెన్స్ ఎజెండాలో మూడు క్రిమినల్ చట్టాల అమలు, ఉన్నత విద్యలో సంస్కరణలు మరియు విశ్వవిద్యాలయాల గుర్తింపు, మరియు గిరిజన ప్రాంతాలు, ఆకాంక్షాత్మక జిల్లాలు మరియు బ్లాక్‌లు మరియు సరిహద్దు ప్రాంతాల వంటి ఫోకస్ ఏరియాల అభివృద్ధి, మైభారత్, ఏక్ వంటి ప్రచారాలలో గవర్నర్ల పాత్ర ఉన్నాయి. భారత్ శ్రేష్ఠ భారత్ మరియు ఏక్ వృక్ష మా కే నామ్ మరియు సహజ వ్యవసాయం. రాష్ట్రంలోని వివిధ కేంద్ర సంస్థల మధ్య మెరుగైన సమన్వయంతో ప్రజల అనుసంధానం మరియు గవర్నర్ల పాత్రను మెరుగుపరచడం కూడా ఎజెండాలో భాగం. వివిధ విడిపోయిన సమూహాలలో గవర్నర్లు ఈ ఎజెండా అంశాలను చర్చిస్తారు. ముగింపు సెషన్‌లో, ఈ బృందాలు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి మరియు ఇతర పాల్గొనేవారి ముందు ప్రదర్శనను ఇస్తాయి. కాన్ఫరెన్స్ ఎజెండాలో మూడు క్రిమినల్ చట్టాల అమలు, ఉన్నత విద్యలో సంస్కరణలు మరియు విశ్వవిద్యాలయాల గుర్తింపు, మరియు గిరిజన ప్రాంతాలు, ఆకాంక్షాత్మక జిల్లాలు మరియు బ్లాక్‌లు మరియు సరిహద్దు ప్రాంతాల వంటి ఫోకస్ ఏరియాల అభివృద్ధి, మైభారత్, ఏక్ వంటి ప్రచారాలలో గవర్నర్ల పాత్ర ఉన్నాయి. భారత్ శ్రేష్ఠ భారత్ మరియు ఏక్ వృక్ష మా కే నామ్ మరియు సహజ వ్యవసాయం. రాష్ట్రంలోని వివిధ కేంద్ర సంస్థల మధ్య మెరుగైన సమన్వయంతో ప్రజల అనుసంధానం మరియు గవర్నర్ల పాత్రను మెరుగుపరచడం కూడా ఎజెండాలో భాగం. వివిధ విడిపోయిన సమూహాలలో గవర్నర్లు ఈ ఎజెండా అంశాలను చర్చిస్తారు. ముగింపు సెషన్‌లో, ఈ బృందాలు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి మరియు ఇతర పాల్గొనేవారి ముందు ప్రదర్శనను ఇస్తాయి.

## నీట్ యూజీ లీకేజీపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**మొదటి పేజీ తరువాయి**

లేదని ఇటీవల కీలక తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. అయితే తాజాగా అందుకుగల కారణాలను వివరిస్తూ మళ్లీ తీర్పు వెలువరించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లోపాలను ధర్మాసనం ఎత్తిచూపుతూ ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే లోపాలను సరిదిద్దుకోవాలని చెప్పింది. నీట్ పేపర్ లీకేజీలో ఎలాంటి వ్యవస్థీకృత ఉల్లంఘనలు చోటుచేసుకోలేదని పరీక్ష పవిత్రతను దెబ్బతీసేలా విస్తృత స్థాయిలో లీక్ జరగలేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ప్రశ్నపత్రం లీకేజీ ఝార్ండ్‌లోని హజారీబాగ్, బిహార్‌లోని పట్నా వరకే పరిమితమైందని దానిపై దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. అందుకే పరీక్షను రద్దు చేయాలనుకోలేదని అయితే, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయని విద్యార్థుల భవితకు సంబంధించిన అంశంలో ఇలాంటివి చోటుచేసుకోవడం సరికాదని హితవు పలికింది. ఈ సమస్యను కేంద్రం ఈ ఏడాదే పరిష్కరించాలని పేర్కొంటూ భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్టీయేదేనని సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. కాగా, నీట్‌లో సంస్కరణలను పరిగణనలోకి తీసుకునేలా కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ పరిధిని పెంచుతున్నట్లు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ జె.బి.పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం వివరణాత్మక తీర్పునిచ్చింది. మరోసారి పరీక్ష నిర్వహించాలన్న పిటిషన్‌ను తిరస్కరిస్తున్నప్పటికీ, పరీక్షలో అవకతవకలు జరిగినందున 44 మంది అభ్యర్థులు కచ్చితమైన మార్కులు సాధించారని చీఫ్ జస్టిస్ ప్రస్తావించారు. పరీక్షల నిర్వహణ వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు నియమించిన ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్‌తో కూడిన కమిటీ సెప్టెంబర్ 30లోగా నివేదిక సమర్పించాల్సిందిగా గడువు విధించింది. పరీక్షా విధానాన్ని పటిష్టం చేసేందుకు సాంకేతికత పురోగతిని స్వీకరించేలా ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని రూపొందించడాన్ని కె.రాధాకృష్ణన్ కమిటీ పరిశీలించాలని సూచించింది.

## రాష్ట్రంలో పోలీసుల రాజ్యం..?

**సర్పంచులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు**

**అప్పు చేసి ప్రజలకు సేవ చేయటం తప్పా**

**సర్పంచులకు జరుగుతున్న అన్యాయంపై ఆగ్రహం వ్యక్తం**



హైదరాబాద్, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తుందంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర ఆరోపనులు గుప్పించారు. సర్పంచులు ఏం తప్పు చేశారు. ప్రజలకు సేవ చేయటం తప్పా.. వడ్డీలకు తెచ్చి, గ్రామాల్లో కార్యక్రమాలు చేశారు. అలాంటి వారిని అరెస్ట్ చేయడం సిగ్గుచేటని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఫైర్ అయ్యారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలంటూ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఎక్కడికక్కడ సర్పంచ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో పలువురు సర్పంచ్‌లను హరీశ్ రావు పరామర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలులు అయినా ఎనిమిది పైసలు కూడా గ్రామ పంచాయతీలకు ఇవ్వలేదని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన రూ.500 కోట్లు కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం లోపించింది. జ్వరాలతో జనం బాధపడుతున్నారు. ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదని మండిపడ్డారు. ప్రతి నెల రూ.275 కోట్లు మేము మా ప్రభుత్వంలో ఇచ్చాం. పల్లె ప్రగతి డబ్బులు ఇవ్వటం లేదన్నారు. తమ పెండింగ్ నిధుల కోసం సర్పంచులు పోరాడితే వారిని అన్యాయంగా అరెస్టు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గన్ పార్క్ వద్ద ఎమ్మెల్యేల ఆందోళనతో ఉద్రిక్త పరిస్థితులు

**మొదటి పేజీ తరువాయి**

అక్రమంగా అరెస్టు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, కేటీఆర్ మధ్య వాగ్వాదం నెలకొంది. అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలిపే హక్కు లేదా ఇదేనా ప్రజాపాలన అని ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోలీసులను ప్రశ్నించారు. వాళ్ల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వారిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. వారిని బస్సులో తరలించారు. కాగా బస్సులోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ ఆందోళన కొనసాగించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల ఉద్యోగాలిస్తామని ఆయన చెప్పారని.. రెండు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణకు రావాలని.. తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పకుండా రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చేదాకా కాంగ్రెస్ ప్రభుత్వం వెనుక బీఆర్ఎస్ పడుతుందని చెప్పారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా తప్పకుండా వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

## వీఆర్వో వ్యవస్థ పుణరాలోచనలో ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి**

ఉండేవారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ వ్యవస్థలను పూర్తిగా రద్దు చేసి, అప్పటికే విధుల్లో ఉన్నవాళ్లను వివిధ శాఖల్లోకి అడ్జస్ట్ చేసింది. అయితే గ్రామ స్థాయిలో చాలా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని ప్రభుత్వ దృష్టికి రావడంతో తిరిగి వీరందరిని వీఆర్వోలుగా నియమించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఉన్న 10,954 గ్రామ పంచాయితీలు ఉండగా, డిగ్రీ ఉత్తీర్ణులైన వారిని ఈ పోస్టుల్లోకి తీసుకోవాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కు ఇప్పటికే సమాచారం అందినట్టు తెలుస్తోంది. ఇదే జరిగితే ఇప్పుడు తీవ్ర పనిభారం మోస్తున్న పంచాయతీ సెక్రెటరీలకు కాస్త ఉపశమనం లభించినట్టు కూడా ఉంటుంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఆరోగ్యానికి సేంద్రియ సేద్యం

అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలకు వ్యవసాయం ప్రధాన ఆర్థిక నిర్మాణం. ఆధునిక వ్యవసాయ పద్ధతులు పర్యావరణాన్ని ప్రభావితం చేస్తాయి. అవి పోషక చక్రం, నేలకోత, కార్బన్ సీక్వెస్ట్రేషన్, అనేక ఇతర పర్యావరణ నమూనాలు. సేంద్రీయ వ్యవసాయం అనేది స్థిరమైన అభివృద్ధి, పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి ప్రభావవంత మైన అభ్యాసం. వ్యవసాయ పద్ధతుల్లో ఎక్కువ సేంద్రియ పదార్థాలను ఉపయోగించడం వల్ల పర్యావరణంపై ప్రతికూల ప్రభావాలను తగ్గించవచ్చు. దాని సహజ చక్రాలను పునరుద్ధరణ ప్రక్రియలో సేవ్ చేయడం ద్వారా, సేంద్రియ వ్యవసాయం ఆహార నాణ్యతను కూడా పెంచుతుంది. సేంద్రియ వ్యవసాయం ఎక్కువగా రసాయన ఎరువులు, పురుగు మందులు, గ్రోత్ హార్మోన్లు, పశువుల కార్యకలాపాలకు సంబంధించిన ఫీడ్ సంకలితాలను మినహాయించవచ్చు. సేంద్రియ వ్యవసాయం పరిమితులు, సవాళ్లను తగ్గించడానికి కొత్త సాంకేతికతల కలయిక చాలా ముఖ్యమైనది. వినూత్న పద్ధతులు, కొత్త విధానాలు సుస్థిరత వ్యవసాయ వ్యవస్థ వైపు కొత్త పోకడలను తయారు చేస్తాయి. పర్యావరణ అనుకూల మార్గంలో వ్యవసాయ ఉత్పాదకత, జీవన నాణ్యతను పెంచుతాయి. మరో మాట లో చెప్పాలంటే సేంద్రియ వ్యవసాయం గ్లోబల్ అగ్రికల్చర్ స్థిరత్వ భావనలకు అద్దం పడుతుంది. సేంద్రియ వ్యవసాయం భావన 1940లో ఉద్భవించింది. దీనిని నార్త్‌బోర్న్ స్థాపించింది. ఈ ప్రక్రియలో జంతువులు లేదా మొక్కల వ్యర్థాలు వంటి సహజ సమ్మేళనాల ద్వారా వ్యవసాయం ఉంటుంది. వ్యవసాయం అనేది పంట ఉత్పత్తి, జంతువుల పెంపకం రెండింటినీ కలిగి ఉన్న మానవ కార్యకలాపాల అత్యంత ప్రాథమిక రకం. వ్యవసాయ భూమి ప్రపంచంలోని విస్తారమైన, వైవిధ్యమైన వనరులలో అత్యంత ప్రాథమికమైనది. దాని నుండి ప్రపంచ జనాభా కు ఆహారం, ఆశ్రయం లభిస్తుంది. వ్యవసాయం ఖచ్చితమైన ప్రారంభం తెలియనప్పటికీ, మానవ జనాభా అభివృద్ధి చెందడంతో, చేపలు పట్టడం, వేటాడడం అనేది క్షేత్రంలో లేనివాటిని భర్తీ చేసే సాధనంగా మరింత ముఖ్యమైనది. ఆహారం కోసం అంతులేని అన్వేషణ ఏర్పడింది. మానవులు సుదీర్ఘమైన, సురక్షితమైన జీవితాన్ని గడపాలంటే ఆహార ఉత్పత్తి అవసరమని స్పష్టమైంది. దీన్ని బట్టి వ్యవసాయానికి ప్రాముఖ్యత ఈ వాదన నుండి ఉద్భవించిందని స్పష్టమవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా గృహ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం గణనీయమైన భాగాన్ని అందిస్తున్నది. ప్రజలు తమకుటుంబాలను పోషించుకోవడానికి, జీవనోపాధి పొందేందుకు, వ్యాపారాన్ని ప్రారంభించడానికి వ్యవసాయంపై ఆధారపడతారు. సేంద్రియ వ్యవసాయం రెండు రకాలుగా విభజించబడింది. 1). సమీకృత సేంద్రియ వ్యవసాయం 2). స్వచ్ఛమైన సేంద్రియ వ్యవసాయం. స్వచ్ఛమైన సేంద్రియ వ్యవసాయం అంటే అన్ని అసహజ రసాయనాలను నివారించడం. ఈ వ్యవసాయ ప్రక్రియలో అన్ని ఎరువులు, పురుగు మందులు సహజ వనరులైన ఎముకల భోజనం లేదా రక్త భోజనం వంటి వాటి నుండి పొందబడతాయి. సమీకృత సేంద్రియ వ్యవసాయం అనేది పర్యావరణ అవసరాలు, డిమాండ్లను సాధించడానికి తెగులు నిర్వహణ, పోషకాల నిర్వహణ ఏకీకరణను కలిగి ఉంటుంది. సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాలు ఆర్థికపరమైనవి. సేంద్రియ వ్యవసాయం లో పంటల పెంపకానికి ఖరీదైన ఎరువులు, పురుగు మందులు లేదా హైబ్రిడ్ విత్తనాలు అవసరం లేదు. అందువల్ల అదనపు ఖర్చులేదు. పెట్టుబడిపై మంచి రాబడి కూడా వస్తుంది. చవకైన, స్థానిక ఇన్‌పుట్‌ల వినియోగం తో రైతు పెట్టుబడిపై మంచి రాబడిని పొందవచ్చు. దేశంలో, ప్రపంచ వ్యాప్తంగా సేంద్రియ ఉత్పత్తులకు భారీ డిమాండ్ ఉంది. ఇది ఎగుమతి ద్వారా ఎక్కువ ఆదాయాన్ని పొందుతుంది. రసాయన ఎరువులు వినియోగించే ఉత్పత్తులతో పోలిస్తే, సేంద్రియ ఉత్పత్తులు మరింత పోషకమైనవి, రుచికరమైనవి, ఆరోగ్యానికి మంచివి. సేంద్రియ ఉత్పత్తుల వ్యవసాయం రసాయనాలు, ఎరువులులేనిది కాబట్టి ఇది పర్యావరణానికి హాని కలిగించదు. దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలలో సేంద్రియ వ్యవసాయం జరుగుతోంది. భారత్ లో ఉత్పత్తి చేయబడిన అన్ని సేంద్రియ టీలలో దాదాపు 30% ఎగుమతి చేయబడుతుంది. ఈ శాతం ప్రతి సంవత్సరం పెరుగుతోంది. కర్ణాటక –కేరళ సరిహద్దుల్లో ఈ పద్ధతిలో కాఫీ, టీ, మిరియాలు, ఏలకులు తదితర పంటలు సాగు చేస్తున్నారు. భారత ప్రభుత్వం వివిధ విధానాల ద్వారా సేంద్రియ వ్యవసాయాన్ని ఆశ్రయించమని రైతులను ప్రోత్సహి స్తోంది. వీటిలో సబ్సిడీలు, శిక్షణా కార్యక్రమాలు, సేంద్రియ ధ్రువీకరణ విధానాలు న్నాయి. ఎందుకంటే రైతులు సేంద్రియ పద్ధతులను స్వీకరించడానికి, ఫలవంతమైన ఫలితాలను పొందేందుకు మద్దతు ఇస్తారు. సేంద్రియ పండ్లు, కూరగాయలు, ఇతర ఉత్పత్తులు ఏ విధమైన రసాయనాలు, జన్యుపరంగా మార్పు చెందిన ఆహారం, హెర్బిసైడ్లు లేదా పురుగు మందులకు లోబడి ఉండవు. అందువల్ల అవి చాలా విలువైనవి. మొక్కకు కావలసిన స్థూల, సూక్ష్మపోషక పదార్థాలైన నత్రజని, భాస్వరం, పొటాష్, కాల్షియం, మెగ్నీషియం, గంధకం, ఇనుము, జింకు, రాగి మొదలగు మూలకాలను సరఫరా చేస్తుంది. నేల భౌతిక స్థితిగతులను మెరుగుపరుస్తుంది. అంటే నీరు నిల్వ ఉంచే శక్తి, నేలలో గాలి ప్రసరణ, మట్టి రేణువులు ఒక దాని కొకటి పట్టి ఉంచే శక్తి మెరుగుపడతాయి. భూసారం, నేల ఉత్పాదక శక్తి మెరుగవుతాయి. సేంద్రియ ఎరువుల వాడకం వలన భూమిలో సూక్ష్మ పోషక పదార్థాల నిష్పత్తి మారుతుంది. దీని వలన భూమిలోని మొక్కలకు హాని కలిగించే నులిపురుగులు, శిలీంద్రాలు కొంత వరకు అదుపులో ఉంటాయి. రసాయనిక ఎరువుల వాడకం తగ్గుతుంది. సేంద్రియ ఎరువుల నుంచి నత్రజని మెల్లగా విడుదల అవడం వలన నత్రజని నష్టం తక్కువగా ఉంటుంది. నేలలోని సూక్ష్మజీవులకు మంచి ఆహారం గాను, అవి అభివృద్ధి చెంది చురుకుగ పని చేయడానికి ఉపయోగపడుతుంది. పండ్లు, కూరగాయలు, ఇతర పంటలలో నాణ్యత పెరుగుతుంది. ఉప్పు నేలలు, చౌడునేలలో లవణ, క్షార గుణాలు తగ్గించి పంటల దిగుబడులను పెంచడంలో దోహద పడుతుంది. బరువు నేలలు గుల్లబారి వేర్లు చక్కగా పెరగడానికి సహాయ పడుతుంది. నీరు ఇంకడం పెరిగి మురుగు సౌకర్యం మెరుగవుతుంది. నీటిని గ్రహించి తేమను ఎక్కువ కాలం పట్టి ఉంచే శక్తి పెరగడానికి దోహదపడుతుంది. మెట్ట పరిస్థితిని తట్టుకునే శక్తి పెరుగుతుంది. భూమిలోని వ్యాధికారక సూక్ష్మజీవులను నశింపచేసి మొక్కలకు రక్షణ కల్పిస్తాయి. మొక్కలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుంది. వాడటం తేలిక, వాతావరణ కాలుష్యం తగ్గుతుంది. సేంద్రియ వ్యవసాయం సింథటిక్ రసాయనాల వాడకాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. రైతులు తెగుళ్లు, కలుపు నియంత్రణ సహజ పద్ధతులను ఉపయోగిస్తారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును హర్షిస్తున్నాను

**భార్గవ్ సైదులు.**



నేరేడుచర్ల, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): భారత ఉన్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ఎస్సీ వర్గీకరణ పై ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సమర్థనీయమని దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పించి ఆదేశాలు జారీ చేస్తూ గురువారం ఇచ్చిన తీర్పును నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలు ఇట్టి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణపై మందకృష్ణ మాహదిగ నాయకత్వంలో అనేక ఉద్యమాలు చేశామని ఆయన అన్నారు. గతంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 90 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ ను చేస్తామని మాదిగలను మభ్యపెట్టి ఓట్లు దండుకున్నారే తప్ప 9 సంవత్సరాలు అధికారంలో ఉండి ఎస్సీలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన అన్నారు. కేంద్రంలో బిజెపి పూర్తి సంపూర్ణమైన మెజార్టీ ఉన్నా పార్లమెంటులో బిల్లు పెట్టి ఆర్టికల్ 341 కి సవరణ చేయలేదని ఆయన విమర్శించారు. ఇట్టి వర్గీకరణకు మద్దతుగా కాంగ్రెస్ నేతలు మరియు సుప్రీంకోర్టు న్యాయవాదులైన కపిల్ సిబల్ , సల్మాన్ ఖుర్శీద్ లు తమ వాదనలు వినిపించారని ఆయన అన్నారు. ఇట్టి వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పులో బిజెపికి ఎటువంటి సంబంధం లేదని ఆయన అన్నారు. వెనుకబడిన మాహాదిగలకు విద్య ఉద్యోగంలో రిజర్వేషన్ అవసరమని జస్టిస్ చంద్ర చూడ్ నేతృత్వంలో ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తిలో తీర్పు వివరించిందని ఆయన అన్నారు. నేడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో వర్గీకరణకు వ్యతిరేక దిశలో వాదించింది జస్టిస్ బేలా త్రివేది అని ఈమె జిల్లా జడ్జిగా ఉన్నప్పుడు ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ఉన్నారని ఆమెను జూడీసీఎల్ ఆఫీసర్ గా తీసుకున్నాడని ఆ తర్వాత ఆమె నరేంద్ర మోడీ చెప్పు చేతల్లో పనిచేస్తూ హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతులు పొందారని ఆయన విమర్శించారు. ఇట్టి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పెంచికల్ దిన్నె గ్రామ శాఖ అధ్యక్షులు యడవెల్లి వెంకటకృష్ణ. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు యడవల్లి శ్రీను, యడవల్లి నరేష్ మరియు సిద్ధపంగా శేఖర్ లు పాల్గొన్నారు.

# ఉద్యమ కళాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి



మిర్యాలగూడ, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఉద్యమకారులు రాత్రి అనగా పగలనక ఎంతో చెమటోడ్చి తన ఆటపాటల ద్వారా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం జరిగిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేకమంది ఉద్యమ కళాకారులను గుర్తించడంలో విఫలము చెంది కేవలం కొద్దిమందికి మాత్రమే సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలంగాణ కళావేదిక మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు రెముడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక మిర్యాలగూడలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో నియోజక వర్గస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వల్లపుదాసు మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఎంతోమంది కళాకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని, సాంస్కృతిక సారథి కంటే ముందు గతంలో కళాకారులకు డిపిఆర్ఓ ద్వారా ప్రోగ్రామ్స్ వచ్చేవని తద్వారా కొంత ఉపాధిని పొంది కుటుంబ పోషణ జరిగేదని కనీసం ఇప్పుడు అది కూడా లేక కళాకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్యాయం జరిగినా ఉద్యమ కళాకారులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారుల గుర్తించి వారికి సంస్కృతిక సారథిలో ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని అన్నారు. త్వరలో మిర్యాలగూడలో కళాకారుల ఆధ్వర్యంలో నిరుద్యోగ ఉద్యమ కళాకారుల దుఃఖాల ధూంధాం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు దారం మల్లేష్ యాదవ్ అంకె పాక కోటేష్, కందుకూరి సుదర్శన్, నకిరేకంటి వేణు, సైదులు, సామ్రాట్, జానయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

## డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగుచేయాలి

## జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగయ్య



నేరేడుచర్ల, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా ఉద్యాన శాఖ అధికారి టి నాగయ్య అన్నారు. మండల పరిధిలోనీ దాచారం గ్రామంలో గార్లపాటి గోవిందా రెడ్డి 10 ఎకరాలలో నూతనంగా సాగు చేస్తున్నటువంటి ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమంను శుక్రవారం అయన ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200 చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వబడును. గరిష్టంగా ఒక రైతుకు 12:50 ఎకరాల వరకు డ్రిప్పు రాయితీ వర్తిస్తుందనీ నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన అధికారిని అనిత మండల వ్యవసాయ అధికారి జావీద్,ఏ ఈ ఓ స్నేహ గౌడ్ పతంజలి ఆయిల్ పామ్ మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ సాయి కుమార్,క్షేత్ర సహాయకులు సురేష్ రైతు గోవిందా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరుగని దళిత పోరాటాలకు నేడు న్యాయం

## ఎస్సీ,ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తున్నాం : డిఎస్.మహేష్



వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): అలుపెరుగని దళిత పోరాటాలకు నేడు న్యాయం జరిగిందని, పోరాటాలకు దళితుల ముఖాలలో చిరునవ్వులు వెలిగించిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును స్వాగతిస్తున్నామని రాష్ట్ర సీనియర్ దళిత నాయకుడు డి.ఎస్. మహేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఎస్. మహేష్ మాట్లాడుతూ, అణగారిన దళిత వర్గాలను ప్రత్యేక శ్రద్ధతో గుర్తించిన భారత వానికి ఇవే మా వందనాలు అని అన్నారు. అనగారిన, దళిత వర్గాలను ప్రత్యేక శ్రద్ధతో గుర్తించిన, భారత వానికి ఇవే మా వందనాలు అని అన్నారు. అలుపెరుగని పోరాటయోధుడు మందకృష్ణ మాదిగ గారికి శుభాకాంక్షలు తెలియజేసిన డిఎస్.మహేష్ వనపర్తి జిల్లా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం, ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుని స్వాగతిస్తున్నామని డిఎస్.మహేష్ తెలిపారు. అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. అలుపెరుగని పోరాటయోధుడు మంద కృష్ణ మాదిగకి శుభాకాంక్షలు డిఎస్.మహేష్ తెలియజేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేసిన ప్రధాని మోదీ తెలంగాణ మాదిగల తరపున డిఎస్.మహేష్ ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్వాల కృష్ణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది. బీజేపీ ప్రభుత్వం చొరవతో ఎస్సీల 30 ఏళ్ల కల సాకారం. వర్గీకరణకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది అని వారు తెలిపారు. 6:1 నిష్పత్తిలో ఏబిసిడి వర్గీకరణను సుప్రీంకోర్టు ప్రవేశపెట్టడం ఆనందకరమైన విషయమని భారతదేశ (అనగారిన వర్గాల) దళిత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టున్న ప్రధాని నరేంద్ర మోదీకి డిఎస్ మహేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి దక్షిణ భారతదేశం మొత్తం పాదయాత్ర చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించి సభలు సమావేశాలు నిర్వహించడం వలన ఈరోజు సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చినందుకు మంద కృష్ణకి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలపండి జరిగింది. అదేవిధంగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత నాయకులు డిఎస్ మహేష్ ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్వాల కృష్ణ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు గంధం గట్టయ్య గంధం నాగరాజు రవిప్రసాద్ బంకల రవి పరంజ్యోతి గోపాలకృష్ణ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్ అందజేత



పాలకవీడు, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): లైన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో పాలకీడు మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎల్లాపురంలో మైక్ సెట్ అందజేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మరియు జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తన జీవితంలో తాము చేసే సేవ ఆర్థిక సాయం పేద విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగ పడేవిధంగా ఉండాలని సేవ మార్గముగా ఆలోచించి కట్టా శ్రీనివాసరెడ్డి స్కూల్ అసిస్టెంట్ ఆర్థిక సాయంతో దాదాపు 4000 రూపాయల విలువగల మైక్ సెట్ పాఠశాలకు అందించడం జరిగింది అన్నారు. వారు విద్య మీద దృష్టి పెట్టి ఇంకా కొన్ని పాఠశాలకు స్కూల్ గేట్స్ విద్యార్థులకు నోట్ బుక్స్ ఇవ్వడం జరిగినదని ఇట్టి సేవా కార్యక్రమాలు ఉపయోగించుకొని మంచిగా చదువుకోవాలి అని విద్యార్థులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసుఫ్, లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ధర్మరాజు, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన వాకిటి కుమార్



## అభినందనలు తెలియజేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ

ఆత్మకూర్, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణానికి చెందిన ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న వాకిటి కుమార్ ముదిరాజ్ నేడు తన జన్మదినం సందర్భంగా స్వచ్ఛందంగా ఇండియన్ డెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వాకిటి కుమార్ ముదిరాజ్ సేవా గుణాన్ని హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు సామాజిక సేవకులు డాక్టర్ మురళీధర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ సాగర్, సహాయ కార్యదర్శి గున్నూరు యాదగిరి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి తెలుగు తిరుమలేష్, జిల్లా సభ్యులు శ్యామ్, ఇండియన్ డెడికేషన్ సొసైటీ ల్యాబ్ టెక్నీషియన్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన సబ్ స్టేషన్ ఏర్పాటుకు వినతి



## టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండికి వినతి అందజేసిన మక్తల్ ఎమ్మెల్యే

ఆత్మకూర్, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం దేవరపల్లి గ్రామానికి నూతన సబ్ స్టేషన్ కొరకై మరియు అమరచింత మండలం నాగల్ కడుమూరు గ్రామానికి నూతన సబ్ స్టేషన్ త్వరలో ఏర్పాటు చేయాలని మక్తల్ నియోజక వర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి తెలంగాణ ఎస్పీడీసీఎల్ సిఎండి చైర్మన్ ముజాఫర్ ఫరుకి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించి రెండు మండలాలకు సబ్ స్టేషన్ లను త్వరలోనే మంజూరు చేస్తానని తెలిపారు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్, నాగల్ కడుమూర్ గ్రామ అధ్యక్షులు జగన్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు మైమూద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం

**ఆధర్మంపై మాదిగల న్యాయబద్ధమైన పోరాటం గెలిచింది**

**మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం**

**ఆత్మకూరులో ఎమ్మార్పీఎస్ సంబరాలు**



ఆత్మకూర్, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ మాదిగ చిరకాల స్వప్నం గత 30 ఏళ్ల కళా సహకారమైన వేళ ఆనంద ఉత్సవాలతో మండల కేంద్రంలో స్థానిక గాంధీ చౌరస్తాలో ఆత్మకూరు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు దండి శీను ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బాణ సంచనాలు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు దండు శ్రీను మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఎస్సీలను ఏబిసిడి వర్గీకరణ చేయాలని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా సెమినార్లు సదస్సులో ధర్నాలు రాస్తారోకో లాంటి ఉద్యమాలు నిర్వహించడంతో పాటు న్యాయపరమైన పోరాటంలోనూ క్రియాశీలకంగా వ్యవహరించడంతో ఎస్సీలను ఏబిసిడి వర్గీకరణ న్యాయమైనదని అన్నారు. సుప్రీంకోర్టు బెంచ్ ఎస్సి వర్గీకరణ తీర్పును ఇవ్వడం హర్షణీయమని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో పెట్టి చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణను సహకరించిన వివిధ రాజకీయ పార్టీలకు మేధావులకు రచయితలకు కళాకారులకు దేశ ప్రధానమంత్రికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి వనపర్తి జిల్లా అధ్యక్షులు అజ్జపాగా లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి సోంబాబు, ఆత్మకూరు మండల ఉపాధ్యక్షులు రేవల్లి శ్రీనివాసులు, కృష్ణ, బాబు జగ్జీవన్ రావ్ కమిటీ మండల అధ్యక్షులు టీ.జానకి రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ గాలి పంపు శ్రీనివాసులు, అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు కిషోర్ కుమార్, ఎంఆర్పిఎస్ సోషల్ మీడియా అజయ్ కుమార్, బోరెల్లి రాము,దండు రవి, ఎంఆర్పిఎస్ నాయకులు అనిల్ కుమార్,హమాలి వెంకటన్న,గణపురం శ్రీనివాసులు, రవీందర్, బొల్లి సిద్దు, బాలకృష్ణ, పట్నం కురుమూర్తి ,కొండన్న, వేణు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై తీర్పును స్వాగతిస్తున్నాం :ఎన్.శివశంకర్

వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): ఎస్సీ ఎస్టీ రిజర్వేషను లో, ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాజీ ఎంపీటీసీ నడిమింటి శివశంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నడిమింటి శివశంకర్ మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లో, ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టు తిరుమల స్వాగతిస్తున్నామని మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నడిమింటి శివశంకర్ హర్షం వ్యక్తం చేశారు. శాసనసభలో కీలక ప్రకటన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లలో వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. తీర్పు వెలువరించిన రాజ్యాంగ ధర్మాసనానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు ఎన్.శివశంకర్. విద్య, ఉద్యోగ, ఇతర రంగాల్లో ఉపకులాలకు ప్రయోజనం చేకూరేలా ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందంటూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పిన నేపథ్యంలో, గురువారం శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి కీలక ప్రకటన వెల్లడించినందుకు తెలంగాణ దళిత బిడ్డలు పండుగ వాతావరణంలో సంబరాలు చేసుకుంటున్నారని ఎన్.శివ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ అమలుపై అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, సీఎం.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం



రాష్ట్రంలో కొనసాగుతోన్న ఉద్యోగ నియామకాల ప్రక్రియలో కూడా మాదిగ, మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు చర్యలు చేపడుతామని, అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకోస్తామని సీఎం తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు రాజ్యాంగ నిర్మాసం ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుని స్వాగతిస్తున్నామని, అనగా అర్థం వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందని, అలుపెరుగని పోరాట యోధుడు మందకృష్ణ మాదిగకి ఈ విజయం మీరు కాదు చాలా కష్టపడ్డారని, ప్రతి దళిత కుటుంబం శ్రీ మందకృష్ణ మాదిగకి జీవితాంతం రుణపడి ఉంటారని ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ కృషి ఏబిసిడి వర్గీకరణ పై బిల్లు పెట్టడానికి కృషి చేశారని, ఈరోజు పార్లమెంట్లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రిజర్వేషన్ల వర్గీకరణ అంశంపై 2023 డిసెంబర్ 23న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, అడ్వొకేట్ జనరల్ ఢిల్లీకి వెళ్లి, సుప్రీంకోర్టులో ఈ కేసు విజయవంతం అయ్యేందుకు గుర్తు చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాజీ ఎంపిటిసి నడిమింటి శివశంకర్ ఆనందం వ్యక్తం చేశారు.

# నర్వ మండలానికి మహబూబ్నగర్ ఎంపీ రాక

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**



నర్వ, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని నర్వ మండల కేంద్రంలో స్థానిక సింగిల్ విండో కార్యాలయ ఆవరణంలో నిర్మించిన నూతన గదులను ప్రారంభించడానికి మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ పార్లమెంటు సభ్యురాలుగా గెలిచిన తర్వాత మొట్టమొదటిసారిగా నర్వ మండల కేంద్రానికి రానున్నారని ఇట్టి కార్యక్రమానికి మండల కేంద్రంలోని ప్రజా ప్రతినిధులు బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్వ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నర్వ సింగిల్ విండో పరిధిలోని గతంలో (2020,2021-22) మూడు సంవత్సరాలు ఆరు సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని సొంత ట్రాక్టర్ల ద్వారా రైసుమిల్లర్లకు రవాణా చేసిన రవాణా డబ్బులు దాదాపు 44 లక్షల రూపాయలు ఇంతవరకు చెల్లించలేదు. కావున రవాణా డబ్బులు రావలసిన రైతులు రావాలని డబ్బులు రైతులకు ఇప్పించాలని నాయకులు గతంలో సింగిల్ విండో ఆవరణంలో రైతుల తరపున ధర్నా చేసిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు తప్పనిసరిగా హాజరై రైతులకి రావలసిన రవాణా డబ్బులు ఇవ్వాల్సిన సింగిల్ విండో ప్రస్తుతం అధ్యక్ష ఉపాధ్యక్ష మరియు డైరెక్టర్ల దగ్గర ఉన్నటువంటి 44 లక్షల రూపాయలను రైతులకు ఇప్పించేంతవరకు విశ్రమించేది లేదని కోరుతూ ఈ యొక్క అవకాశాన్ని మళ్లీ భవిష్యత్తులో రాదని కాబట్టి రైతులు మేలు కొరకు స్థానిక ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా ఇట్టి కార్యక్రమానికి రావాలని వారు కోరారు.

# మాదిగ ఉద్యమ ఫలితమే వర్గీకరణ సాధ్యమైంది

**ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్**




జవహర్నగర్, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): ఉద్యమాల ఫలితమే ఎస్సీల వర్గీకరణ సాధ్యమైందని, 30ఏళ్ళనాటి నిరీక్షణకు సుప్రీం కోర్టు తీర్పుతో మాదిగ సామాజిక వర్గంలో ఊపిరిపోసినట్టు అయిందని ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ అన్నారు. సుప్రీంకోర్టులో ఎస్సీల వర్గీకరణ తీర్పు జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలో వెలవరించడంతో జవహర్ నగర్ ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో మందకృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ 76 ఏళ్ళ స్వాతంత్ర్య భారతదేశంలో మాదిగ ఉపకులాలు విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయి నష్టపోయారని, సుప్రీంకోర్టు తీర్పుతో 59 మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మందకృష్ణ మాదిగ ఎస్సీల వర్గీకరణ పోరాటమే నేడు విజయం సాధించామని తెలపారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ బాబు జగ్జీవన్రామ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి ఎమ్మార్పీఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో కొయ్యడా వెంకటేష్, తుటి శ్రీనివాస్, ప్రకాశ్, యాకస్వామి, ఆనంద్, నర్సయ్య, కన్నయ్యరాజు, శ్రీనివాస్, పరశు రాం, శ్రీనివాస్, సునీల్, ఐలయ్య, నరేందర్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక ఆత్మహత్య

**ప్రేమ పేరుతో వ్యక్తి వేధింపులు**



జవహర్ నగర్, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): ప్రేమ అనే పేరుతో యువకుడు వేధింపులకు గురి చేశారు, ఆ వేధింపులు భరించలేక మైనర్ బాలిక ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆ సంఘటన జవహర్ నగర్ లోని పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇటీవల వీరి కుటుంబం జవహర్ నగర్ లో నివాసం ఉంటున్నారు. వీరికి ముగ్గురు అమ్మాయిలు మొదటి శాలిని (16) హుస్నాబాద్ లోని వసతి గృహంలో ఉంటూ 9వ తరగతి చదువుతుంది. ఇటీవలే ఆమె బాలాజీ నగర్ కు తన ఇంటికి వచ్చిన క్రమంలో ఇదే ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి కూల్ డ్రింక్ షాప్ లో పనిచేస్తున్నారు. ప్రేమ పేరుతో షాలిని వేధించడం మొదలుపెట్టాడు, ఈ వేధింపులు భరించలేక ఆ పసి హృదయం తల్లడిల్లింది. చివరకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో శాలిని ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. వెంటనే పోలీసులు శివ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు ప్రారంభించారు.

# రామినేని ఉదయ్ అకాల మరణం దురదృష్టకరం :సంకినేని



గరిడేపల్లి, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ స్వర్గీయ రామినేని ప్రభాకర్ కుమారుడు రామినేని ఉదయ్ అకాల మరణం దురదృష్టకరమని భాజాపా రాష్ట్ర ఉపాధ్యక్షులు , మాజీ శాసనసభ్యులు సంకీని వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని మర్రికుంట గ్రామంలో ఆయన దశదిన కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. రామినేని కుటుంబం భారతీయ జనతా పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందన్నారు. తదనంతరం మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, భాజపా నాయకులతో కలిసి ఉదయ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పేరాల శేఖర్ జీ, జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణ, రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి, జిల్లా నాయకులు సలిగంటి వీరేంద్ర, రంగరాజు రుక్మారావు, ఎండి ఆబిద్, చలమల నరసింహ, పోకల రాములు తదితరులున్నారు.

# దిర్శించర్లలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు



నేరేడుచర్ల, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామంలో శుక్రవారం నాడు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసిడి ఎస్ సూపర్వైజర్ ఎన్. రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే అరగంటలోపు వీలైనంత తొందరగా ముర్రుపాలు బిడ్డలకు ఇప్పించాలని, ఇది బిడ్డకు మొదటి టీకా లాంటిదని,వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుందని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 24 నెలల వరకు అదనపు ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించవచ్చుని పాలిచ్చే విధానము ఎలా ఇవ్వాలి ఎన్నిసార్లు ఇవ్వాలి, పాలు లేని బాలింతలకి మంచి పోషక విలువలు కలిగిన ఆహారం తిన్నట్లయితే పాలు ఎక్కువగా వస్తాయని, బిడ్డకి పోత పాలు గాని డబ్బా పాలు గాని ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని ఇచ్చినట్లయితే పిల్లలకు నీళ్ల విరేచనాలు, నిమోనియా తరచూ వ్యాధులు కు గురవుతారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎలిజిబెత్, వెంకటరమణ చంద్రకళ ఏ ఎన్ ఎం జానమ్మ, స్వరూప ఆశాలు మాధవి రాజశ్రీ గర్భవతి బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పిహెచ్సి డాక్టర్ పి. నాగిని**



నేరేడుచర్ల, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని నేరేడుచర్ల మండల వైద్యాధికారిని డాక్టర్ పున్నా నాగిని అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని రెండో వార్డు పరిధిలో డాక్టర్ పున్నా నాగిని ఆధ్వర్యంలో మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, రక్త పరీక్షలు చేసి,అవసరమైన మందులు పంపిణీ చేశామన్నారు. ప్రజలందరూ మెడికల్ క్యాంపును వినియోగించు కోవాలని అన్నారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దగ్గు, జలుబు, జ్వరం లాంటి వ్యాధులు సంభవించి నప్పుడు వెంటనే డాక్టర్ని సంప్రదించాలని తెలిపారు. వర్షాకాల నేపథ్యంలో దోమలు ఈగలతో సీజనల్ వ్యాధులు వస్తాయని, గోరువెచ్చని నీటిని తాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,రెండో వార్డ్ కౌన్సిలర్ రణపంగా నాగయ్య,భరత్, నాగేష్,రామ్ రెడ్డి, పీహెచ్సీ హెల్త్ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మెడికల్ క్యాంపులో పండ్లు బ్రెడ్ పంపిణీ**

నేరేడుచర్ల పట్టణంలోని రెండో వార్డ్ లో ఏర్పాటు చేసిన మెడికల్ హెల్త్ క్యాంపులో ఐక్య పాస్టర్స్ ఫెలో షిఫ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీలో చేసిన పిఒ ఐటిడిఎ





మంగపేట, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): శుక్రవారం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పిఒ ఐటిడిఎ తనిఖీలో చేశారు. హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. ఫార్మసిస్ట్ మరియు సిబ్బంది (హాజరు రిజిస్టర్ల ఆధారంగా ధృవీకరించబడినవి) గైర్హాజరయ్యారు. వరద సీజన్ మొత్తానికి సంబంధిత మెడికల్ ఆఫీసర్ గైర్హాజరు మరియు దగ్గరి పర్యవేక్షణపై వివరణ తెప్పించాల్సిందిగా డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని కోరారు. పరిశీలించిన బర్త్ వెయిటింగ్ రూమ్ ఇది పూర్తకాలేదు. ఆసుపత్రిని సందర్శించి కాంపౌండ్ వాల్ అంచనాతో పాటు ప్రవేశ ద్వారం లెవలింగ్ కోసం అంచనాలను సిద్ధం చేయాలని ఏఈ మరియు డెప్యూటీ ఈఈని ఆదేశించారు. రాత్రి షిఫ్ట్ విధులు మరియు ఇకపై హాజరు పర్యవేక్షణ ముఖ్యంగా రాత్రి షిఫ్టను కంట్రోల్ రూమ్ మరియు సిబ్బంది హాజరు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలన్నారు. నైట్ టైం డ్యూటీకి వినియోగించే 108 గదికి మెష్ ను బిగించాలని ఆదేశించారు. కాంప్లెక్స్లో పారిశుధ్యం, డీవీడింగ్ ఉండేలా చూడాలని జీపీని ఆదేశించారు. పైన పేర్కొన్న అంశాలపై 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సాధారణ మెమో జారీ చేయాలని డెప్యూటీ డిఎం హెచ్ఓ ను ఆదేశించారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**

ములుగు, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): ఈ నెల 5 నుండి 09వ తేది వరకు కొనసాగనున్న 'స్వచ్ఛదనం – పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డి.ఎఫ్.ఓ. రాహుల్ కిషన్ జాదవ్లతో కలసి అన్ని మండలాల స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛదనం – పచ్చదనంపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో ఐదు రోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి, ఆశా కార్యకర్త, వీ.ఓలతో కమిటీని ఏర్పాటు చేసుకుని నిర్దేశిత కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలోని ఆసక్తి గల యువతను, పాఠశాలల హెచ్.ఎంలు, మెడికల్ ఆఫీసర్లను కూడా కమిటీలో ప్రాతినిధ్యం కల్పించవచ్చని సూచించారు. తక్షణమే కమిటీలను ఏర్పాటు చేసుకుని, మండల ప్రత్యేక అధికారుల సమక్షంలో సమావేశాన్ని నిర్వహించి స్పష్టమైన కార్యాచరణను రూపొందించుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నందున అధికారులు మొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతిఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని, ఎవరూ సెలవులు పెట్టకూడదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తనతో పాటు ఇతర జిల్లా స్థాయి అధికారులు ఆకస్మికంగా సందర్శించిన సమయాలలో ఎక్కడైనా నిర్వహణపరంగా లోపాలు ఉంటే, సంబంధిత అధికారులు, సిబ్బందిని



బాధ్యులుగా పరిగణించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన నివేదికలను రోజువారీగా సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున పారిశుధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హితవు పలికారు. అదేవిధంగా త్రాగునీటి సరఫరా వ్యవస్థను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, ఎక్కడైనా మలేరియా, డెంగ్యూ వంటి కేసులు నమోదైతే తక్షణమే స్పందిస్తూ యుద్ధప్రాతిపదికన నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం ముగిసిన అనంతరం కూడా శానిటేషన్, వాటర్ సప్లై తీరుతెన్నులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, మరో రెండుమూడు నెలలపాటు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా అందరినీ భాగస్వాములు చేస్తూ స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం ప్రారంభం రోజున ఎక్కడికక్కడ ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు వ్యాసరచన వంటి పోటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులను సందర్శించి పచ్చదనం పెంపొందేలా విరివిగా మొక్కలు నాటాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే, వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. పాఠశాలలు, వసతి గృహాలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ సెంటర్లు తదితర చోట్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వాటి ఆవరణలు, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి వనమహోత్సవం లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. మంచి నీటి ట్యాంకులను శుభ్రం చేయించి, క్లోరినేషన్ జరిపించాలని, నివాస ప్రాంతాల నడుమ మురుగు నీరు, వర్షపు జలాలు నిలువ ఉండకుండా చూడాలన్నారు. స్వచ్ఛదనం–పచ్చదనం నిర్వహణలో ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు క్రియాశీలకపాత్ర పోషించాలని, మండల ప్రత్యేక అధికారులు నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను, స్థానిక నాయకులను, యువజన సంఘాలను భాగస్వాములు చేస్తూ పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ వర్గాల వారందరు స్వచ్ఛదనం – పచ్చదనంలో పాలుపంచుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా కృషి చేయాలని సూచించారు.

ఆయా శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి సి ఎస్ ఓ రాం పతి, డి సి ఓ సర్దార్ సింగ్, డి డబ్లుఓ స్వర్ణ లత లీనిన, డి ఎమ్ అండ్ హెచ్ ఓ అప్పయ్య, జెడ్పీ సి ఈ ఓ, డి పి ఓ, ఏ పి డి, ఎంపిడి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు తలదించుకునేనా ఉంది కాంగ్రెస్ పాలన



ములుగు, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే దానం నాగేందర్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలనుని అమ్మ తోలు తీస్తా బయట కూడా తిరగనియ్య ఒక్కొక్కరిని అని అన్ పార్లమెంట్ లాంగ్వేజ్ లో భూతుల పురాణం ఎత్తుకున్నాడు, అసలు వీళ్ళు ప్రజాప్రతినిధులా లేక వీధి రౌడీలా విల్లను చూసి ప్రజలు ఏం నేర్చుకోవాలి, ఓటు వేసి గెలిపించిన ప్రజలు సిగ్గుతో తలదించుకు నేటట్లుగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్ బిఆర్ఎస్ పార్టీ బీ–ఫామ్ పై గెలిచి కాంగ్రెస్ లో చేరి ఓటు వేసి గెలిపించిన ప్రజలు సిగ్గుతో తలదించుకునేటట్లుగా మాట్లాడిన ఎమ్మెల్యే దానం నాగేందర్ పై పార్టీ ఫిరాయింపుల చట్టం కింద అనర్హత వేటు వేయాలని మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ డిమాండ్ చేశారు. ప్రజలకు మంచి చెడు చెప్పాల్సిన ఇలాంటి ప్రజా ప్రతినిధులు ఇలాంటి భూతుల పురాణం ఎత్తుకుంటే వీళ్లను చూసి ప్రజలు ఏం నేర్చుకోవాలి అందుకేనా ప్రజలు వీళ్లను గెలిపించినది ప్రజలు ఇవన్నీ చూస్తూనే ఉన్నారు రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు రూపంలో తగిన బుద్ధి చెబుతారు అని ఏమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

# మెగా ఇంపాక్ట్ లో మామిడి సత్యనారాయణకు అవార్డు



నేరేడుచర్ల, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): సికింద్రాబాద్ లోని హరి హర కళాభవన్ లో ఆగష్టు 1 నుండి 3వ తారీఖు వరకు మూడు రోజులపాటు ఇంపాక్ట ఫౌండేషన్ ఆద్వర్యంలో జరుగుతున్న మెగా ఇంపాక్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటుడు డాక్టర్ మురళీమోహన్ విచ్చేసినారు. అందులో మూడు రోజులపాటు ఉచిత వ్యక్తిత్వ శిక్షణ నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యార్థులను చైతన్యపరుస్తున్నా మిర్యాలగూడకు చెందిన ప్రముఖ వాస్తు సిద్ధాంతి. ఇంపాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ మామిడి సత్యనారయణకు ఇంపాక్ట్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు చేతులమీదుగా ఉత్తమ అవార్డును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం ప్రతి ఒక్కరికి అవసరమని, ఇలాంటి ట్రైనర్స్ ఇంటికొకరు ఉండాలని, ఇంటికొక స్పీకర్ ఊరుకొక ట్రైనర్ ని తయారు చేయడమే ఇంపాక్ట్ లక్ష్యం అన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేస్తున్న ఇంపాక్ట్ సంస్థ నన్ను గుర్తించింది కష్టపడితే ఏదైన్నా సాదించగలుగుతామని సంస్థ మనకు ధైర్యాన్ని ఇస్తుందని, ఇలాంటి అవకాశాన్ని యువతి యువకులు జీవితము విధానంపై మరియు మానసిక ఒత్తిడి పై అవగాహన ప్రతి ఒక్కరూ స్వయం శక్తితో ఎదిగే విధానాలు గురించి అవగాహన వినియోగించుకోవాలని మామిడి సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమానికి జేడి లక్ష్మీనారాయణ, జయప్రకాశ్ నారాయణ, యండమూరి వీరేంద్రనాథ్, పట్టాభిరామ్ ప్రదీప్ లాంటి గొప్ప గొప్ప వక్తలు హాజరవుతూ శిక్షణ ఇస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కి పాలాభిషేకం

**కళాకారులకు 30శాతం పిఆర్సి ప్రకటించడం హర్షణీయం**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాదం ప్రవీణ్**

ములుగు, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ప్రజా ప్రభుత్వ రథసారథి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు, జూపల్లి కృష్ణారావు, ములుగు జిల్లా అభివృద్ధి ప్రధాత మంత్రి సీతక్కకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం ప్రవీణ్ విచ్చేసి మాట్లాడుతూ గత పాలకులు ప్రకటనలకే పరిమితమై కళాకారులకు ఇవ్వవలసిన పి.ఆర్.సి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం జరిగిందని, ప్రజా ప్రభుత్వంలో శుక్రవారం ముఖ్యమంత్రి కళాకారులకు 30శాతం పి.ఆర్.సి ని ఇచ్చి కళాకారుల జీవితాలలో వెలుగులు నింపడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా



కళాకారులందరూ జిల్లా కేంద్రంలో మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం ప్రవీణ్, ములుగు మండల యూత్ అధ్యక్షులు కుక్కల నాగరాజు, కళాకారులు గొల్కొండ బుచ్చన్న, అమ్మ పాట తిరుపతి, రాగుల శంకర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# గుడుంబా తయారీ, అమ్మకం దారులకు అవగాహనా సదస్సు





పరకాల, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): పరకాల ఎమ్మెల్యే సూచనల ప్రకారం శుక్రవారం ఆత్మకూర్, దామెర మండలాలకు చెందిన గుడుంబా తయారీ, రవాణా, అమ్మకందారులకు అవగాహనా సదస్సు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గుడుంబా తయారీ, రవాణా, అమ్మకం దారులందరిచేత ఇకపై చేయనని ప్రమాణం చేయించడమే కాక, ఇకపై చేసినచో చట్టపరమైన చర్యల తో పాటుగా ప్రభుత్వం నుండి లభించే అన్నిరకాల సదుపాయాలు (కరెంట్, నీళ్లు, రేషన్), ప్రభుత్వం నుండి పొందుతున్న సంక్షేమ పథకాలు (పెన్షన్, గృహ లక్ష్మి వంటి అభయ హస్తం స్కీం) నిలుపుదల చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదని వారివద్దనుండి ఒప్పంద పత్రాన్ని తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీపీ కిషోర్ కుమార్, సీఐ ఆర్. సంతోష్ పోలీసులు, ఎక్సైజ్ సీఐ పి.



తాతాజీ, తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఆత్మకూర్ తాసిల్దార్ జ్యోతివరలక్ష్మి, దామెర ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ఆత్మకూర్ ఎస్ఐ అశోక్, దామెర ఎస్ఐ ప్రవీణ్, పోలీస్, ఆత్మకూర్ ఏఈ రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వెంకటపూర్, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్ ): శుక్రవారం ములుగు జిల్లా వెంకటపూర్ మండలం నర్సపూర్ గ్రామం లో ఇటివల అనారోగ్యంతో చనిపోయిన మామిడి సంపత్ కు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. చిన్న పిల్లలుకు తల్లిదండ్రులు ఎవరు లేకపోవడంతో వారు అంత్యత పేదరికంలో ఉన్న విషయం తెలుసుకుని వారికి ఆర్థిక సహాయంగా రూపాయలు 6000, 50 కేజీల బియ్యం అందించి మీకు ఎలాంటి ఇబ్బందులూ ఎదురైనా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొచ్చు అశోక్, కిసాన్ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి చక్రపు రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేటి రమణారెడ్డి(కొండన్న), బొచ్చు సమ్మయ్య, బొచ్చు శంకర్, చల్లురి రాజన్న, మేడం రమణాకర్, మొగురంపెల్లి రాజు, యూత్ కాంగ్రెస్ వెంకటపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పసుల అజయ్, రుద్రోజు



రవీంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

# వైబ్రాంట్ యజమాన్యంపై కేసులు నమోదు చేయాలి

**అకాడమీని మూసివేయాలి**

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్**

హనుమకొండ, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ అనుమతి లేకుండానే అకాడమీ పేరుతో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థి మృతికి కారణమైన వైబ్రాంట్ అకాడమీ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి అకాడమీ మూసివేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్ లో డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనుమతి లేకుండా నడుస్తున్న అకాడమీలు విద్యా సంస్థలపై అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం వల్లే యాజమాన్యాలు ఇష్టానుసారంగా రెచ్చిపోతున్నారని, ఫీజుల వసూలు మీద ఉన్న దృష్టి విద్యార్థుల ప్రాణాల మీద లేకుండా పోతుందని, యజమాన్యాలకు డబ్బులు, ర్యాంకులే తప్ప విద్యార్థుల ప్రాణాలు లెక్క లేకుండా పోతుందని, ఇన్ని రోజుల నుంచి గుర్తింపు లేకుండా నడుస్తున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అనుమతి లేని విద్యాసంస్థల్లో విద్యార్థులను చేర్పించడం వల్ల నష్టపోతారని తల్లిదండ్రులు గమనించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు



స్పందించి వైబ్రేంట్ అకాడమీ మూసివేసి అందులో ఉన్న విద్యార్థులు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సంఘటన జరిగినప్పుడే అధికారులు హడావిడి చేస్తున్నారు తర్వాత మర్చిపోతున్నారని, విమర్శించారు. ప్రభుత్వ విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రైవేటు యజమాన్యాలు రెచ్చిపోతున్నారని అన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి విద్యార్థి మృతి పై విచారణ చేసి, యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్ జిల్లా కమిటీ సభ్యులు సముద్రాల అనిల్, శివరాత్రి కరుణాకర్, అశోక్, నవీన్, లు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని దళిత కాలని

**దళిత వాడలపై దయలేని అధికారులు.. పాలకులు**

**దళిత కాలనీలో సైడ్ కాలువలు లేవు.. మురుగు నీరు పుల్లు**

**అధికారులకు, పాలకులకు చెప్పినా కన్నెత్తి చూడరు**

**స్పెషల్ పరిపాలనలోనైనా అభివృద్ధి న్యాయం జరిగేనా..?**

**మారపెల్లి సుధాకర్ దళిత నాయకులు**



శాయంపేట, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): శుక్రవారం శాయం పేట మండల కేంద్రం లోని దళిత కాలనీలో సైడ్ డ్రైనేజీ, మరియు రోడ్డు లేక, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దళిత సంఘ నాయకులు మారపల్లి సుధాకర్ (డాన్) కాలనీ వాసులతో కలిసి పరిసరాలను పరిశీలించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,. అదేవిధంగా టిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాల ప్రభుత్వంలో కాలనీకి ఎటువంటి ప్రయోజనం జరగలేదు, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా దళిత జాతికి, దళిత కాలనీలకు అభివృద్ధి జరిగేలా తక్షణమే సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించి



అదేవిధంగా ఎప్పటికప్పుడు దోమలను నివారించేందుకు తగు జాగ్రత్తలను తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

కాబట్టి తక్షణమే స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ ప్రత్యేక శ్రద్ధ వహించి దళితకాలనీలకు సీసీ రోడ్లు మరియు డ్రైనేజీలను నిర్మించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మారపెల్లి కమల, ధైనంపల్లి పద్మ, పుష్ప, సుజన, రమ తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరై శ్రద్ధాంజలి ఘటించిన మాజీ గ్రంథాలయ చైర్మన్



ములుగు, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): ములుగు మండలంలోని దుపెల్లగూడెం గ్రామంలో పొన్నం రవి తల్లి దశదినకర్మలకు మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో లకావత్ నరసింహ నాయక్ సూడి రెడ్డి లక్ష్మారెడ్డి అజ్మీర సురేష్ అజయ్ పొన్నం రాజు వెంకన్న తదితరులు పాల్గొని వారి తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు

## సర్పంచుల అక్రమ అరెస్టులు సరికాదు




### మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పవన్ కుమార్

ములుగు, ఆగస్టు 02 (తీన్మార్ న్యూస్): సర్పంచుల అక్రమ అరెస్టులు సరికాదని ములుగు మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పవన్ కుమార్ నాయక్ అన్నారు గత ఐదు సంవత్సరాల నుంచి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేసి ఒక్కొక్క సర్పంచ్ లక్షల్లో అప్పులు అయ్యి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఉన్నాము  మా యొక్క వేదనను గాంధేయ మార్గంలో ప్రభుత్వానికి తెలియపరుస్తామని శుక్రవారం హైదరాబాద్ సెక్రెటరేట్ ను  ముట్టడించి మా బాదలను ప్రబుత్వానికి విన్నవించుకునే కార్యక్రమంలో భాగంగా వెళ్లేది ఉండే ఇట్టి కార్యక్రమానికి పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం, సర్పంచులు చేసిన పనులకు న్యాయంగా రావలసిన బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

# కాక రేపుతున్న బీజేపీ అధ్యక్ష పదవి...

హైదరాబాద్: బీజేపీలో అధ్యక్ష పదవి కాక రేపుతోంది. అధ్యక్షులు ఎవరు ఈటల రాజేందరా..? డీకే ఆరుణా..? రోజుకొక పేరు తెరమీదకు వస్తుండటంతో ఢిల్లీ పెద్దలు ఎవరికి పగ్గాలు అప్పజెపుతారన్నది అంతుపట్టడం లేదు. ఇంతకీ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిపై అంత చర్చ ఎందుకు?.. అధ్యక్ష పదవికి పార్టీలో కొత్తగా చేరిన నేతలు పనికి రారా..? పాత నేతలే ఉండాలనే రూల్ ఉందా..? లేక నరనరాన మత భక్తి నింపుకుంటేనే పదవులుంటాయా..? అందుకు బండి సంజయ్, కిషన్ రెడ్డిలే నిదర్శనమా..?రాష్ట్ర బీజేపీలో అధ్యక్ష పీఠం పంచాయితీ మరింత ముదురుతోంది. పార్టీ రాష్ట్ర కార్యలయం దాటి ఢిల్లీ వినువీధుల్లో అధిష్టాన పెద్దలతో కుస్తీ పడుతోంది. అధ్యక్ష రేసులో నిన్నటి దాకా కొత్త పాత నేతల పేర్లు వినిపించాయి. నేడు అది వార్ వన్ సైడ్ అన్నట్టు కొత్త నేతల పేర్లే ఫోకస్ అవుతున్నాయి. అధ్యక్షపగ్గాలు చేపట్టడానికి మాకేం తక్కువ అన్నట్టు మొన్నటి దాకా అందరు పోటీ పడి ఎవరికి వారు పైరవీలు చేసుకోవడంలో బిజీబిజీగా ఉండిపోయారు. కానీ పాత కొత్త నేతల పంచాయితీ రాష్ట్ర బీజేపీలోనే కాదు ? ఢిల్లీ పెదలకు కూడా గందరగోళంగా తయారైన నేపథ్యంలో పాత బీజేపీ నేతలంతా డైలామాలో పడినట్లు తెలుస్తోంది.

జాతీయ స్థాయిలో మోడీ, అమిత్ షా వర్సెస్ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, నితిన్ గడ్కారీల మధ్య బీజేపీలో గ్రూప్ వార్ నడుస్తోంది. మోడీ, అమిత్ షాలు ఆర్ఎస్ఎస్‌కు పార్టీలో ప్రాధాన్యత తగ్గించాలని చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే మోడీ క్రేజీ తగ్గుతున్న నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ అప్రమత్తం అవుతోందంటున్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో బీజేపీకి సోలో మెజార్టీ రాకపోవడంతో మోడీ క్రేజ్ తగ్గిందనడానికి అదే నిదర్శనమన్న వాదన ఆర్ఎస్ఎస్ వినిపిస్తుంది. అందులో భాగంగానే మోడీ అమిత్ షాలు ఒకవైపు ఆర్ఎస్ఎస్ ఒకవైపు అన్న చందంగా బీజేపీ పరిస్థితి మారిందంట.ఆర్ఎస్ఎస్ నేతలంతా ఒకవైపు, నాన్ ఆర్ఎస్ఎస్ నేతలంతా మరోవైపు అన్నట్టుగా డిల్లి తరహా వ్యవహారమే రాష్ట్ర బీజేపీలో కనిపిస్తోంది. అందుకు నిదర్శనం పాత నేతలైనా కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మాత్రమే మంత్రి పదవులు ఇచ్చి, మిగతా పార్లమెంట్ సభ్యులకు మొండి చేయి చూపించడమే అంటున్నారు. అది మిగితా సభ్యులకు తెలిసినా  అవకాశం వచ్చే వరకు బీజేపీని అంటిపెట్టుకుని ఉండాలని భావిస్తున్నారంట. కొత్తగా పార్టీలో చేరి ఎంపీలైన నేతలు తమకు పార్టీ పరంగా అవకాశం రాకపోతే కచ్చితంగా తమ భవిషత్ చూసుకునే పరిస్థితి కనిపిస్తుందంటున్నారు.ఇక మరోవైపు కొత్త నేతలకే రాష్ట్ర అధ్యక్ష పదవని తేలడంతో ఆ పంచాయితి కొత్త నేతల మధ్య కాక రేపుతోంది. ఈ అధ్యక్ష పంచాయితిని చూడలేక సీనియర్ నేతలెవరు పార్టీ కార్యాలయ మెట్లు ఎక్కడానికి ఇష్టపడటం లేదంట. ప్రధానంగా అధ్యక్ష రేసులో ఈటల రాజేందర్, డీకే ఆరుణ పేరు బలంగా వినిపిస్తుండటంతో అధ్యక్ష పదవి కోసం అశ పడ్డ మిగిలిన నేతలంతా అసంతృప్తితో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఆ క్రమంలో అధికార ప్రతినిధులెవరు కూడా బీజేపీ పార్టీ ఆఫీస్ ధరి దాపుల్లో కనిపించడం లేదు.అధ్యక్ష పదవి ఎవరికి అన్నది అటుంచుతే కొత్త పాత నేతల పంచాయితీని తట్టుకోలేకే గతంలో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, మజితేందర్ రెడ్డి, ఎన్నెం శ్రీనివాస్ రెడ్డి, విజయశాంతి, వివేక్ వెంకటస్వామి, ఏనుగు రవీందర్ రెడ్డి, మధుసుదన చారీలతో పాటు చాల మంది పార్టీకి దూరమయ్యారు. గతంలో వారి విషయంలో పాత నేతలంతా గుర్రుగా వుండి, టార్గెట్ చేసి పార్టీ నుంచి వెళ్లేలా చేశారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు కూడా అదే తంతూ కొనసాగుతోంది. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలను పార్టీ పాత నేతలు టార్గెట్ చేస్తుండటంతో ఆ పార్టీలో ఎవరు ఉండటానికి ఇష్ట పడటం లేదు.ప్రస్తుతం అధ్యక్ష పదవి గనక కొత్త నేతలకు ఇస్తే సహించేది లేదని, సంఘ్ పరివారులు తేల్చిచెప్తున్నారు. అయితే తమ నేతలకే అధ్యక్ష పీఠం దక్కుతుందని ఈటల, డీకే వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. దాంతో ఆ పంచాయతీ పార్టీ శ్రేణులకే అంతుపట్టకుండా తయారైంది. మొత్తమ్మీద అధ్యక్ష పదవి కొత్త నేతకా లేక మత భక్తి నింపుకున్న పాత నేతకా అనేది చర్చనీయంశంగా మారింది.

# ట్రాఫిక్... కట్టడి ఎలా...

### మహానరకం

### 68 లక్షల 5 వేల 432 వాహనాలు

హైదరాబాద్, ఆగస్టు 1  (న్యూస్ పల్స్)

ఒకప్పుడు ఇంటికో సైకిల్ ఉంటే చాలా గొప్ప.. కనీ ఇప్పుడు కాలం మారింది. దాంతో పాటే అవసరాలు మారాయి. ఇప్పుడు ఇంటికో బైక్, కార్ మస్ట్ అనే ఫీలింగ్‌కు వచ్చేశాం.. ముఖ్యంగా హైదరాబాద్ లాంటి నగరంలో మనం రోజు చూస్తూనే ఉన్నాం పరిస్థితి ఎలా ఉందో.. ఇక దీనికి వర్షం తోడయ్యిందా కథ కంచికి చేరినట్టే.. ఇలాంటి సమయంలో ఓ డేటా విడుదలైంది. ఆ డేటా చూస్తే ఇప్పుడు కాస్త భయం కలిగేలా ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న వెహికల్స్ సంఖ్య ఎంత? కౌంట్ చేయడం స్టార్ట్ చేయకండి.. మేం చేస్తాం.. ప్రస్తుతం హైదరాబాద్‌లో 68 లక్షల 5 వేల 432.. ఇప్పుడే బండి తీసుకొని రోడ్డెక్కితే ఇంటికి చేరే నరికి పుణ్యకాలం గడిచిపోతుంది.పోరపాటున ఏ వీఐపీ వెళ్లడమో.. వర్షం పడటమో జరిగిందా? ఇక గంటల పాటు రోడ్లపై జాగారం చేయాల్సిందే.. పరిస్థితి ఇప్పుడే ఇలా ఉంటే.. రానున్న రోజుల్లో పరిస్థితి ఏంటి? ఇప్పుడు జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రిలీజ్ చేసిన డేటా వెలుగులోకి వచ్చింది. దాని ప్రకారం రానున్న పదేళ్లలో.. అంటే 2033-34లో వెహికల్స్ సంఖ్య కోటి 60 లక్షల 46 వేల 853కు చేరుతుందని అంచనా.. అంటే అటు ఇటుగా మూడింతలు.. కరెక్టుగా కాకపోయినా.. కౌంట్ అక్కడికే వచ్చేలా ఉంది.

మరి అప్పుడు పరిస్థితి ఏంటి? ఆలోచిస్తేనే కాస్త భయం కలుగుతుంది కదా.. 2010లో హైదరాబాద్‌లో వెహికల్స్ సంఖ్య 12 లక్షలుగా ఉండేది. ప్రతి ఏడాది ఓ లక్ష వాహనాలు పెరుగుతాయని అంచనా వేశారు ఆ రోజుల్లో.. కానీ రియాలిటీకి వచ్చే సరికి జరిగింది వేరు. ఏడాదికి తక్కువలో తక్కువ మూడు నుంచి నాలుగు లక్షల వెహికల్స్ రోడ్డెక్కాయి. ఇప్పుడు ఏడాదికి ఆరు లక్షల వెహికల్స్ రోడ్డెక్కుతాయని ఖీం అంచనా వేస్తోంది. ఇక 2034 వచ్చేసరికి ఆ సంఖ్య 15 లక్షలకు చేరుతుందని అంచనాప్రస్తుతం ఉన్న వాహనాల సంఖ్యనే హైదరాబాద్ రోడ్లు తట్టుకోలేకపోతున్నాయి. నరకం స్పెల్లింగ్ రాపిస్తున్నాయని చెప్పవచ్చు. ఇప్పటికే చాలా చోట్ల ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నారు. ట్రాఫిక్ బాధ నుంచి రిలీఫ్ కల్పించేందుకు అనేక డైవర్షన్స్ ఏర్పాటు చేస్తున్నారు. కానీ ఫలితం మాత్రం అంతంత మాత్రమే అని చెప్పాలి. అలాగని వాహనాలను కొనకుండా అడ్డుకుందామా? అంటే అది కష్టం.. నష్టం కూడా.. ఎందుకంటే అది ప్రజల కొనుగోలు హక్కును అడ్డుకోవడమే.. కాబట్టి.. అలా అడ్డుకోవడం అస్సలు కుదరదు. మరి ఏం చేయాలి? ఏం చేస్తే ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుంది?అనేది ఇప్పుడు తేలాల్సిన అంశం.అయితే ఈ ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు కొన్ని చర్యలు తీసుకోవచ్చని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. ఫస్ట్ కార్లపై ఉన్న లైఫ్ టైమ్ ట్యాక్సెస్‌ను పెంచాలి. అప్పుడు కొద్దిగా సేల్స్ తగ్గుతాయి. సెకండ్ ఖీఅ బస్సులను పెంచాలి.. అందులోనూ ఏసీ బస్సులను పెంచాలి. ఎప్పుడైతే పబ్లిక్ సర్వీస్‌లను పెంచుతారో.. ప్రజలు వాటిపై డిపెండ్ అవ్వడం పెరుగుతుంది. అప్పుడే సొంత వాబనాల సంఖ్య తగ్గుతుంది. అంతోకాకుండా మెట్రో సేవలను విస్తరించాలి. నగరం నలుమూలలకు మెట్రో సేవలు అందేలా ప్లాన్ చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా డెవలప్‌మెంట్‌ను ఒకే ప్లేస్‌లో కాకుండా.. నగరం నలుమూలలా విస్తరించాలి. అప్పుడే ఒకే ప్రాంతంపై భారం తగ్గుతుంది. ట్రాఫిక్ కూడా తగ్గుతుంది. అంతేకాదు కొందరైతే పీక్ అవర్స్‌లో బైక్స్‌ను రోడ్డుపై బ్యాన్ చేయాలన్న డిమాండ్ కూడా చేస్తున్నారు. కానీ అలా చేస్తే విమర్శలు వచ్చే చాన్సే ఎక్కువుంది.ఇప్పటికే ట్రాఫిక్ పెరిగితే పరిస్థితి ఎలా ఉంటుందో ముంబై, బెంగళూరు ఉదాహరణ.. మన హైదరాబాద్ కూడా అదే పరిస్థితికి చేరే అవకాశాలు ఎక్కువగానే కనిపిస్తున్నాయి. ఎందుకంటే రోజురోజుకు పెరుగుతున్న వెహికల్స్ సంఖ్య అలానే ఉంది. పెరిగే వెహికల్స్‌లో ఎక్కువగా బైక్స్ ఉండటం కూడా డేంజర్ బెల్స్ మోగిస్తుంది. ఎందుకంటే సరైన కనెక్టివిటీ లేకపోవడంతో చాలా మంది బైక్స్ కొనడంపై ఇంట్రెస్ చూపిస్తున్నారు. కొత్తగా రోడ్డుపైకి వచ్చే వెహికల్స్‌లో బైకల పర్సంటేజే దాదాపు 70 వరకు ఉంటుంది. దీనిపై కూడా అధికారులు ఫోకస్ చేయాల్సి ఉంటుంది.

# మున్సిపల్ కార్యాలయాన్ని ఆగస్టు నెలలో ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### పెద్దపల్లి మున్సిపల్ సోంత ఆదాయం పెంపు దిశగా ప్రత్యేక చర్యలు

### ఆగస్టు నెలలో 30 కోట్ల అభివృద్ధి పనులు గ్రౌండ్ చేయాలి

### పట్టణంలో కుక్కలకు పూర్తి స్థాయిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలి

### పెద్దపల్లి మున్సిపాలిటీ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి: పెద్దపల్లి పట్టణంలో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ కార్యాలయాన్ని ఆగస్టు నెలలో ప్రారంభించాలని, ఆ దిశగా పెండింగ్ పనులు, గ్రీనరీ పనులు  త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పట్టణంలో విస్తృతంగా పర్యటించి పురపాలక కార్యాలయంలో పట్టణ అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. ఎల్లమ్మ చెరువును పరిశీలించిన కలెక్టర్ మినీ ట్యాంక్ బండ్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక లు రూపొందించాలని అధికారులకు సూచించారు. మినీ ట్యాంక్ బండ్  వద్ద టాయిలెట్ల నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ లో బోటింగ్ నిర్వహణ కోసం అవసరమైన జెట్టి ని త్వరితగతిన తెప్పించాలని, మినీ ట్యాంక్ బండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం పురపాలక కార్యాలయంలో పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీ సొంత ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో మున్సిపాలిటీ కి రావాల్సిన అద్దెలను, ఆస్తి పన్ను, ఇతర పన్నులను  పూర్తి స్థాయిలో వసూలు చేయాలని అన్నారు.నూతనంగా నిర్మిస్తున్న పురపాలక కార్యాలయాన్ని ఆగస్టు మాసంలో ప్రారంభించుకోవాలని, ఆ దిశగా పెండింగ్ పనులు, కార్యాలయ ఆవరణలో గార్డెనింగ్, గ్రీనరీ పనులనూ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణం వ్యాప్తంగా ఉన్న కుక్కలను  పట్టుకొని రామగుండం లోని ఏబీసీ సెంటర్ కు తరలించాలని , అక్కడ కుక్కలకు పూర్తి స్థాయిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో కుక్కల కారణంగా ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ న్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా పెద్దపల్లి జిల్లాలో 30 కోట్ల రూపాయలతో రూపొందించిన అభివృద్ధి పనులను ఆగస్టు నెలలో గ్రౌండ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణంలోని డంప్ యార్డ్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో  పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపవర్గీకరణ తక్షణమే అమలు దిశగా ప్రయత్నాలు

### సుప్రీం కోర్టులో  చారిత్రాత్మక తీర్పు

న్యూఢిల్లీ: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు ఇచ్చింది. వర్గీకరణకు రాష్ట్రాలకు అధికారం కల్పిస్తూ తీర్పు వెలువరించింది. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందని కోర్టు స్పష్టం చేసింది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం వర్గీకరణ చేపట్టేందుకు లైన్ క్లియర్ చేసింది. చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ సహా ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెల్లడించింది. ఎస్సీ వర్గీకరణకు తాము అనుకూలమే అని ఇప్పటికే కోర్టుకి కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇవాళ కోర్టు తీర్పు వెలువరించింది. మొత్తం ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనంలో 6:1 మెజార్టీతో ఈ తీర్పు వెల్లడైంది.జస్టిస్ బేలా త్రివేది మాత్రం ఈ తీర్పుతో విభేదించారు. ఈ అంశంపై మొత్తం ఆరు ప్రత్యేక తీర్పులను వెల్లడించింది సుప్రీంకోర్టు. కోటాలో సబ్ కోటా ఉండడం తప్పు కాదని స్పష్టం చేసింది. అంతకు ముందు 2004లో ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో వర్గీకరణ సాధ్యం కాదని వెల్లడించింది. ఇప్పుడు ఈ తీర్పుని పక్కన పెడుతూ వర్గీకరణను సమర్థించింది ధర్మాసనం.ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ అంశంపై మూడు రోజుల పాటు కేసు విచారణ జరిగింది. ఈ విచారణ తరవాత కోర్టు తీర్పుని రిజర్వ్‌లో ఉంచింది. ఇప్పుడు తీర్పు వెల్లడించింది. “వ్యవస్థాపరమైన వివక్ష కారణంగా ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన వాళ్లు అన్ని అవకాశాలనూ అందిపుచ్చుకోలేకపోతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం కుల వర్గీకరణను చేయొచ్చు. కోటాలో సబ్‌కోటా ఉండడం తప్పేమీ కాదు”ఈ ఏడాది ఫిబ్రవరిలో విచారణ జరిగిన సమయంలో కేంద్రం కీలక విషయాలు కోర్టుకి వెల్లడించింది. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను తాము సమర్థిస్తున్నామని స్పష్టం చేసింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఈ తీర్పునిచ్చింది. అయితే...జస్టిస్ బేలా త్రివేది మాత్రం ఈ తీర్పుతో విభేదించారు. ఈ వర్గీకరణ సరికాదని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ అధికారం కల్పించడాన్ని వ్యతిరేకించారు. మిగతా 6గురు సభ్యులు మాత్రం ఒకే అభిప్రాయంతో తీర్పు వెలువరించారు.

### బేలా త్రివేది ఎందుకు వ్యతిరేకించారు

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పునిచ్చింది. వర్గీకరణను సమర్థించిన సర్వోన్నత న్యాయస్థానం ఆ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని తేల్చి చెప్పింది. అంతే కాదు. కోటాలో సబ్‌కోటా ఉండడం తప్పేమీ కాదని స్పష్టం చేసింది. చీఫ్ జస్టిస్ చంద్రచూడ్‌తో పాటు మొత్తం 7గురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. అయితే..ఇందులో ఆరుగురు సభ్యులు తీర్పుపై ఏకీభవించినా జస్టిసస్ బేలా త్రివేది మాత్రం విభేదించారు. ప్రస్తుతమున్న షెడ్యూల్ కులాల జాబితాలో సంస్కరణలు తీసుకొస్తామన్న పేరుతో రిజర్వేషన్‌ల మౌలిక సిద్ధాంతాన్నే కదిలించడం సరికాదని ఆమె తన వాదన వినిపించారు. షెడ్యూల్ కులాల్లో మళ్లీ ప్రత్యేకంగా గ్రూప్‌లు తీసుకు రావడం సరికాదని తేల్చి చెప్పారు. రిజర్వేషన్‌లు కల్పించిందే వెనకబడ్డ వాఅ వర్గానికి చేయూత అందించడానికి అని వివరించిన జస్టిస్ బేలీ త్రివేది, మళ్లీ ఇందులో వర్గీకరణ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఇందులోనూ ప్రాధాన్యతల ఆధారంగా ఎక్కువ తక్కువ అని వర్గీకరించడం సరికాదని అభిప్రాయపడ్డారు.ప్రస్తుతానికి షెడ్యూల్ కులాలకు ప్రత్యేక హోదా కల్పించేలా రిజర్వేషన్ వ్యవస్థ ఉందని, ఇందులో ఎలాంటి మార్పులు చేయాలన్నా అది రాష్ట్రపతి ద్వారానే జరగాలని స్పష్టం చేశారు. రాజకీయ కారణాలను దృష్టిలో పెట్టుకుని ఆ అధికారం రాష్ట్ర  ప్రభుత్వాలకు కల్పించలేదని వివరించారు. అందుకే ఆ పరిమితులు విధించాల్సి వచ్చిందని తెలిపారు. కానీ...మిగతా ఆరుగురు జస్టిస్‌లు ఒకే అభిప్రాయానికి రావడం వల్ల 6:1 మెజార్టీతో వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువరించారు. ఇక మరో ప్రత్యేక బెంచ్‌లో జస్టిస్ పంకజ్ మిథాల్ మెజార్టీ అభిప్రాయాలకే మొగ్గు చూపించారు. అయితే..ఈ సందర్భంగా ఆయన కొన్ని సూచనలు చేశారు. కులం, సామాజిక స్థితిగతులు, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా అందరికీ రిజర్వేషన్‌లు ఇవ్వడం కన్నా ఓ కుటుంబంలో ఓ తరానికి మాత్రమే వీటిని పరిమితం చేస్తే బాగుంటుందని చెప్పారు. ఓ తరం రిజర్వేషన్‌ల ద్వారా లబ్ధి పొందితే ఆ తరవాతి తరానికి ఈ వెసులుబాటు లేకుండా చూడాలని సూచించారు. మరో సభ్యుడు జస్టిస్ చంద్ర శర్మ మెజార్టీ అభిప్రాయాన్నే గౌరవిస్తున్నట్టు వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉండడం సరైందే అని సమర్థించారు. ఫిబ్రవరిలో ఈ అంశంపై సుప్రీంకోర్టు మూడు రోజుల పాటు విచారణ జరిపింది. ఆ తరవాత తీర్పుని రిజర్వ్‌లో ఉంచింది. చివరకు సానుకూలంగా తీర్పు వెలువరించింది. 2004లో ఈవీ చిన్నయ్య వర్సెస్ ఏపీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని రివ్యూ చేయాలని సీనియర్ అడ్వకేట్‌లు కోరారు. రాష్ట్రాలకు ఎస్సీ వర్గీకరణ చేపట్టే అధికారం లేదని అప్పటి ధర్మాసనం తేల్చి చెప్పింది. ఈ వాదననూ పరిగణనలోకి తీసుకున్న ప్రస్తుత ధర్మాసనం పూర్తి స్థాయిలో విచారణ జరిపి తుది తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుని రాజకీయ పార్టీలన్నీ స్వాగతించాయి.

# తెల్లం వెంకట్రావు యూ టర్నేనా

ఖమ్మం: భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు దారెటు.. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచి.. మూడు నెలలకే అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో కేటీఆర్‌ను,బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వరుసపెట్టి కలవడం చర్చనీయాంశంగా మారింది. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నట్లు, తెల్లం కూడా తిరిగి గులాబీ గూటికి చేరుతారని విస్తృత ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారంపై ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కీలక ప్రకటన చేశారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న ఛాంబర్ లో కేటీఆర్, ఇతర ఎమ్మెల్యేలను కలిశారు. దీంతో మరో ఎమ్మెల్యే గద్వాలకు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కలిసి తాను తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఆ వెంటనే తెల్లం వెంకటరావు కూడా వారిని కలవడం చర్చనీయాంశం అయ్యింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల్లో కొందరు యూ టర్న్ తీసుకొని మళ్ళీ బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. తెల్లం వెంకటరావు కూడా చేరతారని గులాబీ పార్టీ వర్గాలు అంటున్నాయి. ప్రస్తుత రాష్ట్ర మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడే తెల్లం వెంకటరావు. అసెంబ్లీ ఎన్నికల ముందు భద్రాచలం కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నం చేశారు. అయితే ఇక్కడ కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే పొడెం వీరయ్య ఉండటంతో సిట్టింగ్ ను కాదని టికెట్ ఇవ్వడం వీలుకాదని కాంగ్రెస్ అధిష్ఠానం చెప్పడంతో ఆయన అంతకుముందే.. బీఆర్ఎస్ నేతలతో మంతనాలు జరిపి, టికెట్ హామీతో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. భద్రాచలం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా విజయం సాధిం చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది సీట్లు ఉంటే, బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కావడం విశేషం.కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ద్వారా సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పార్లమెంట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. నియోజక వర్గం అభివృద్ధి కోసం పార్టీ మారానని ఆయన తెలిపారు. ఇపుడు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో కేటీఆర్ ఛాంబర్‌లోకి వెళ్లి కలవడం.. ఆయనతో మంతనాలు జరపడానికి సంబంధించిన పోటో ఒకటి బయటకు వచ్చింది. దీంతో పార్టీ మారుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే మార్పును తీవ్రం గా ఖండించారు వెంకటరావు. వెంకటరావు ఇటా.. అటా అంటూ పెద్ద చర్చకే దారి తీసింది. తెల్లం వెంకటరావు ఎక్కడకీ వెళ్లడు పాత పరిచయం కాబట్టి బీఆర్ఎస్ నేతలను కలసి ఉంటాడు. మా దగ్గరకి వచ్చిన వాళ్ళు ఎవరు ఇబ్బంది కలగకుండా ఉంటారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు తెలిపారు. మా దగ్గర ప్రేమ రాజకీయాలు ఉంటాయి. ఎవరు ఎక్కడికి పోరని ఆయన స్పష్టం చేశారు. అటు ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు సైతం తప్పుడు ప్రచారం అంటూ తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ పార్టీలో కొంద రు అల్ప సంతోషులు ఉన్నారని, ఫోటో తీసి పార్టీ మారుతారని ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కూడా ఈ ప్రచారాన్ని కొట్టి పారేశారు. చాలా మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యే లు కాంగ్రెస్ మంత్రుల చాంబర్లకు వచ్చి కలుస్తున్నారు. వారంతా పార్టీ మారే వారేనా. అంటూ ప్రశ్నించారు. పార్టీ మారే ప్రసక్తే లేదు.. కాంగ్రెస్ తోనే నా ప్రయాణం. అని వెంకటరావు తేల్చి చెప్పారు. అధికార పార్టీ లో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని, భద్రాచలంలో అనేక హామీలు అమలు కావాలంటే ప్రభుత్వం సహకారం తప్పని సరి.. అందుకే కాంగ్రెస్ లో చేరి నిధులు సాధించి పనులు ప్రారంభించారు. పార్టీ మారే ప్రసక్తే ఉండదని తెల్లం వెంకటరావు అనుచరులు అంటు న్నారు. ఏది ఏమైనా ఒక్క మీట్.. సంచలనంగా మారి చర్చకు దారి తీసింది.

# వ్యాప్తి చెందుతున్న సీజనల్ వ్యాధులు

హైదరాబాద్: తెలంగాణలో ఈ ఏడాది భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో సీజనల్ వ్యాధుల వ్యాప్తి పెరుగుతున్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలపై డెంగ్యూ ప్రభావం ఉన్నట్లు సమాచారం. నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి, నిలోఫర్ లో డెంగ్యూ జ్వరాలతో వస్తున్న పిల్లల సంఖ్య పెరుగుతోంది. డెంగ్యూ ఫీవర్ పట్ల నిర్లక్ష్యం చేయొద్దని వైద్యులు సూచిస్తున్నారు. ఐదారు రోజులకు పరిస్థితి విషమిస్తుందని హెచ్చరిస్తున్నారు.నేషనల్ సెంటర్ ఫర్ వెక్టర్ బోర్న్ డిసీజెస్ కంట్రోల్ నివేదిక ప్రకారం తెలంగాణలో జులైలోనే 722 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది జనవరి నుంచి జులై వరకు మొత్తం 1800 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని నివేదిక పేర్కొంది. జనవరి నుంచి జూన్ వరకు 1,078 డెంగ్యూ కేసులు నమోదవ్వగా... జులై చివరి నాటికి ఈ సంఖ్య 1,800కి పెరిగింది. వీటిలో 60 శాతం కేసులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నమోదయ్యాయి. మిగిలిన కేసులు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో రికార్డు అయ్యాయి. అయితే గత కొన్ని సంవత్సరాలుగా డెంగ్యూ కేసుల్లో తగ్గుదల కనిపిస్తుంది. 2019లో 13,331 కేసులు, ఏడు మరణాలు రికార్డు కాగా, 2020లో 2,173 కేసులు, 2021లో 7,135 కేసులు. 2022లో 8,972 కేసులు, మరియు 2023లో 8,016 కేసులు, ఒక మరణం నమోదయ్యాయని లెక్కలు చెబుతున్నాయి.తెలంగాణ వ్యాప్తంగా డెంగ్యూ కేసుల్లో జీహెచ్ఎంసీ పరిధిలోనే 60 శాతం కేసులు నమోదయ్యాయి. డెంగ్యూ బాధితుల నుంచి ప్లేట్లెట్ కోసం అభ్యర్థనలు పెరుగుతున్నాయని బ్లెడ్ బ్యాంకుల నిర్వాహకులు తెలిపారు.అకస్మాత్తుగా హై ఫీవర్ రావడం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కంటి కదలికతో నొప్పి తీవ్రమవుతుండడం, కండరాలు, కీళ్ల నొప్పులు, రుచి, ఆకలి లేకపోవడం, ఛాతీ, శరీరంపై దద్దుర్లు, వికారం, వాంతులు, రక్తపు వాంతులు, ముక్కు, నోరు, చిగుళ్ల నుంచి రక్తస్రావం, నిద్రలేమి, దాహం అనిపించడం, నోరు ఎండిపోవడం, పల్స్ పడిపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిదోమల ద్వారా సంక్రమించే వ్యాధులను నియంత్రించేందుకు ముందు జాగ్రతలు తీసుకోవాలి. పొత్తికడుపు నొప్పి, వాంతులు, రక్తస్రావం వంటి తీవ్రమైన లక్షణాల ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఇంటి లోపలకు దోమలు రాకుండా దోమ తెరలను ఉపయోగించాలి. బయట ఉన్నప్పుడు పొడవాటి దుస్తులు ధరించండి. ఇంటి తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి.వర్షాలు పెరిగే అవకాశం ఉందని, డెంగ్యూ వ్యాప్తి చెందకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. తలుపులు, కిటికీలకు దోమతెరలు అమర్చుకోవాలని, ఉదయం, సాయంత్రం దోమలు ఎక్కువగా ఉండే సమయాల్లో తలుపులు, కిటికీలు మూసి ఉంచాలని సూచించింది. సెప్టిక్ ట్యాంకులను కప్పి ఉండాలని, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు తెలిపారు. ఇళ్ల చుట్టూ నిలిచిన నీటిని తొలగించడానికి వారానికోసారి "ఫ్రైడే డ్రై డే" పాటించాలని అధికారులు సూచించారు.

# కలకలం రేపుతున్న కోళ్ల దొంగలు

కరీంనగర్: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి, రామగుండం సమీపంలోని బ్రాహ్మణపల్లి గ్రామాల్లో రెండు రోజుల్లో 30 కోళ్ళు చోరీ గురయ్యాయి. రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా కోళ్లను ఎత్తుకెళ్లడం సంచలనంగా మారింది. అయితే బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయా ఠాణాల పోలీసులు కోళ్ల దొంగలను పట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.సంక్రాంతి సందర్భంగా ఏపీలో కోస్తా జిల్లాల్లో జరిగే కోడి పందాలకు తెలంగాణ కోళ్లు తరలివెల్తున్నాయన్న విషయం ఈ ఘటనతో వెలుగులోకి వచ్చింది. ఏపీలో పౌరుషంతో పెరిగే కోళ్లతో పాటు తెలంగాణలో ఉక్రోషం, పౌరుషం కలగలిపి, బలవర్ధకంగా తయారైన కోళ్లకు కూడా సంక్రాంతి సందర్భంగా డిమాండ్ ఎక్కువగానే ఉన్నట్టుగా స్పష్టం అవుతోంది.కోళ్లను చోరీ చేసేందుకు వచ్చిన ముఠా పకడ్బందీగా వ్యవహరించినట్టుగా తెలుస్తోంది. చోరీ చేసేందుకు గ్యాంగులు వ్యవహరించినట్టుగానే రెక్కి నిర్వహించి మరీ చోరీలకు పాల్పడినట్టుగా అనుమానిస్తున్నారు. దొంగతనానికి ముందు ఓ కారులో కోళ్లను పెంచుతున్న ప్రాంతాల్లో సంచరించిన ముఠా రెక్కి నిర్వహించి అదే రోజు రాత్రి వాటిని ఎత్తుకెళ్లినట్టుగా తెలుస్తోంది.అయితే దేశీ కోళ్లు గ్రామీణ ప్రాంతాల్లో పెంచుకోవడం సహజమే. పల్లెల్లో ఆహారం కోసం తిరిగే ఇంటి కోళ్లను పిల్లులు ఎత్తుకెళ్లడం సాధారణంగా వింటుంటాం. కానీ ఇక్కడ పెంచుతున్న కోళ్లకు స్పెషాలిటీ ఉన్నట్టుగా తెలుస్తోంది. అందుకే ఈ ముఠా రెక్కి వేసి మరీ చోరీ చేసినట్టుగా అనుమానిస్తున్నారు. కోళ్ల స్పెషాలిటీ ఏంటంటే... పందెం కోసం వాటి యజమానులు పెంచుతున్నట్టుగా తెలుస్తోంది.సినిమాల్లో చూపించిన విధంగా కోళ్లకు ఇచ్చే దాణా అంతా కూడా ప్రత్యేకంగా ఉంటుంది. జీడిపప్పు, బాదం పిస్తా వంటి పోషకాలు ఉన్న ఆహారాన్ని ఇచ్చి ఈ కోళ్లను పెంచుతుంటారని తెలుస్తోంది. వీటిని సంక్రాంతి సమయంలో ఏపీలో జరిగే కోడి పందాల కోసం సిద్దం చేస్తున్నట్టుగా సమాచారం. ఉక్రోషం, పౌరుషం నింపి వాటిని పెంచినట్టయితే కాలికి కత్తికట్టి మైదానంలోకి దింపితే ప్రత్యర్థి కోడిని ఓడిస్తాయని భావిస్తుంటారు పందెంరాయుళు ..ఇందులో భాగంగానే పందెం కోళ్లను పెంచి పోషించేందుకు కేర్ తీసుకునే యజమానుల వద్ద కొనేందుకు ఆసక్తి చూపుతుంటారు పందెం కాసేవాళ్లు. ఈ కోళ్ల కోసం ప్రృతేకంగా చొరవ తీసుకుని వాటి బలిష్టంగా పెంచితేనే మార్కెట్లో ధర పలుకుతుందని యజమానులు భావిస్తుంటారు.అయితే ఈ కోళ్లకు మార్కెట్లో డిమాండ్ కూడా బాగానే ఉన్నట్టుగా తెలుస్తోంది. కాట్నపల్లిలో చోరికి గురైన వాటిలో ఒక కోడికి రూ. 2 లక్షల వరకూ ధర పలుకుతుందని యజమాని చెప్పారు. మిగతా వాటిలో కోడికి రూ. 50 వేల వరకు ధర గిట్టుబాటు అవుతుందని తెలుస్తోంది.

బ్రాహ్మణపల్లిలో చోరీకి గురైన ఒక్కో కోడి రూ.50 వేల వరకు ధర పలుకుతుందని ప్రచారం జరుగుతోంది.అయితే మార్కెట్లో అత్యంత ఖరీదు పలుకుతున్న ఈ కోళ్లను తస్కరించిన దొంగలు సొమ్ము చేసుకోవాలని భావించారో లేక వాటిని తీసుకెళ్లి సంక్రాంతి పోటీలకు సిద్ధం చేయాలనుకున్నారో తెలియదు కానీ పెద్దపల్లి జిల్లాలో చోరీకి గురైన కోళ్ల వ్యవహారంపై సంచలనంగా మారింది. ఈ విషయంపై పోలీసులు సీరియస్ గా ఆరా తీసేందుకు రంగంలోకి దిగడంతో తమ కోళ్లు తను చేతికి వస్తాయని యజమానులు ఆశిస్తున్నారుల

# రుణమాఫీలో మిస్సింగ్ లిస్ట్....

కరీంనగర్: పంట రుణాల మాఫీతో రైతన్నలో సంబురాలతో పాటు కొందరిలో ఆందోళన నెలకొంది. లక్ష, లక్షన్నర రుణం ఉన్నా మాఫీ జాబితాలో పేర్లు లేక పోవడంతో రైతన్నను కలవరపెడుతోంది. ఫస్ట్, సెకండ్ జాబితాలో లక్షన్నర వరకు క్రాప్ లోన్ ఉన్నా మాఫీ కాకపోవడం అన్నదాతలు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు. అధికారుల చుట్టూ తిరిగే దుస్థితి ఏర్పడింది. చిన్న చిన్న సమస్యలను షాకు గా చూపి చాలామంది రైతులను రుణం మాఫీకి దూరం చేస్తుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.రెండు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 17 లక్షల 75 వేల మంది రైతులకు సంబంధించి 12 వేల 225 కోట్లు ప్రభుత్వం పంట రుణాలను మాఫీ చేసింది. తొలి విడత ఈనెల 18న లక్ష రూపాయల వరకు 11 లక్షల 34 వేలమంది రైతులకు 6035 కోట్లు మాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు వారాల వ్యవధిలోనే రెండో విడత లక్షన్నర లోపు లోన్ ఉన్న 6 లక్షల 41 వేల మంది రైతులకు సంబంధించి 6190 కోట్లు మాఫీ చేసి మూడో విడత రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేసే పనిలో నిమగ్నమయ్యింది.రైతుల రుణ మాఫీ కావడం సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నా రెండు విడతల్లో లక్ష 50 వేల లోపు లోన్ ఉన్న వారి చాలామంది రైతుల పేర్లు మాఫీ జాబితాలో లేకపోవడం ఆందోళనకు గురిచేస్తుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండు విడతల్లో లక్ష 94 వేల మంది రైతులు రుణ మాఫీ తో రుణవిముక్తులు కాగా ఇంకా చాలామంది రైతులు అనర్హులుగానే మిగిలారు. ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో రుణమాఫీకి నోచుకోని రైతులు ఉండడం సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది.రెండు విడత లుగా లక్షా 50 వేల వరకు పంట రుణాలు ఉన్న రైతుల లోన్ మాఫీ చేసిన ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో పేర్లు లేని రైతులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. రుణ మాఫీ ఎందుకు కాలేదో ఆరా తీస్తున్నారు. రేషన్ కార్డు లేని రైతుల పేర్లు రుణమాఫీ జాబితాలో లేవు. రేషన్ కార్డు ప్రమాణికం కాదని ప్రభుత్వం చెబుతున్నా... ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉందని స్పష్టం అవుతుంది.రేషన్ కార్డు కేవలం కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసమే రేషన్ కార్డును పరిగణలోకి తీసుకుంటామని ప్రభుత్వం చెప్పినప్పటికీ రేషన్ కార్డు లేని రైతుల పేర్లు రుణమాఫీ జాబితాలో లేకపోవడం అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తుంది. రేషన్ కార్డు తో పాటు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ఇప్పటివరకు అందుకోని రైతుల పేర్లు సైతం రుణమాఫీ జాబితాలో చోటు లభించలేదు.క్రాప్ లోన్ ఉన్న రైతు బ్యాంక్ ఖాతా పేరుకు ఆధార్ కార్డులో ఉన్న పేరుకు మ్యాచ్ కాని రైతులు సైతం రుణమాఫీ నోచుకోని పరిస్థితి కనిపిస్తుంది. రెండు విడతల్లో ఒక్క ఉమ్మడి కరీంన గర్ జిల్లాలోనే సుమారు లక్ష మందికి రుణమాఫీని నోచుకోలేదనే ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి. రెండు జాబితాలో పేర్లు రాని రైతులు వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ అధికార పార్టీ నేతల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.రేషన్ కార్డు ప్రమాణికమైతే తాము ఎప్పుడో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నామని రేషన్ కార్డులు ఇవ్వకుండా ఇప్పుడు రేషన్ కార్డుతో రుణమాఫీ లింక్ పెట్టి ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంలో మీనమేషాలు లెక్కిస్తున్న ప్రభుత్వం రేషన్ కార్డు లేని రైతులకు సైతం రుణమాఫీ వర్తింపజేయాలని రైతు సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు పంట రుణం ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని కోరుతున్నారు. రుణమాఫీ నుంచి తప్పించు కోవాలని ప్రభుత్వం పొంతనలేని నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బంది పెడితే ఆందోళన చేయక తప్పదని రైతు సంఘాల ప్రతినిధులు, బిఆర్ఎస్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు హెచ్చరిస్తున్నారు. రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల పెద్దపల్లి కలెక్టరేట్ రుణమాఫీ లబ్దిదారులతో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రెండు విడతల్లో పెద్దపల్లి జిల్లాలో 42 వేల 965 మంది రైతులకు 271 కోట్ల రుణమాఫీ అయిందని తెలిపారు. చాలా మంది రైతుల పేర్లు రుణమాఫీ జాబితాలో లేవని ఫిర్యాదులు అందుతున్నాయని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ సైతం ఏర్పాటు చేశామని,రుణమాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 1800599 5459 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ కోరారు.

# సెంటిమెంటులో ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు

### వాస్తు భయంతో దూరం... దూరం

నిజామాబాద్: ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరు చర్చనీయాంశమవుతోంది. ఎమ్మెల్యేలుగా గెలిచి సుమారు 8 నెలలు కావస్తున్నా.. ఆ ముగ్గురు తమ కార్యాలయాల్లోకి అడుగుపెట్టకపోవడమే పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. సొంత నియోజకవర్గాల్లో ఉంటున్న ఎమ్మెల్యేలు? ప్రభుత్వం లక్షల రూపాయలతో నిర్మించిన కార్యాలయాలకు రాకపోవడమేంటని? ఆరా తీస్తే ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి. ఎన్నికల్లో వీరోచితంగా పోరాడిన సదరు నేతలు? వాస్తు భయంతోనే తమ కార్యాలయాల్లోకి అడుగుపెట్టలేదట.. ఇలా వాస్తు అంటే భయపడిపోతున్న ఆ ముగ్గురూ కాంగ్రెస్ వారే? సీనియర్ నేత బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డితోపాటు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌లకు వాస్త భయం పట్టుకుందనే సమాచారం హాట్‌టాపిక్‌గా మారింది.ప్రజలకు ఎమ్మెల్యేలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో గత సర్కార్‌లో నియోజకవర్గ కేంద్రాల్లో క్యాంపు కార్యాలయాలను నిర్మించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక హంగులతో భవనాలు నిర్మించగా, చాలా మంది ఆయా కార్యాలయాల నుంచి సేవలు అందిస్తున్నారు. ఐతే కొందరు మాత్రం వాస్తు భయంతో అటువైపు కూడా చూడటం లేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, మదన్‌మోహన్ సైతం ఇదే భయంతో క్యాంపు కార్యాలయాలకు వెళ్లడం లేదని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుత భవనాల్లో పనిచేసిన బీఆర్ఎస్ నేతలు తమ చేతిలో ఓడిపోడానికి? క్యాంపు కార్యాలయాల్లో వాస్తు దోషాలే కారణమని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భావిస్తున్నారట గత ఏడాది వరకు కళకళలాడిన క్యాంపు కార్యాలయాలు వెలవెలబోతున్నాయి. ఎనిమిది నెలలుగా ఎమ్మెల్యేలతోపాటు ఏ ఒక్కరూ అటువైపు రాకపోవడంతో భవనాలు నిరూపయోగంగా మారిపోయాయి. ఇక క్యాంపు కార్యాలయాలను వినియోగించని ఎమ్మెల్యేలు ప్రత్యామ్నాయంగా సొంతంగా కార్యాలయాలు ప్రారంభించడం చర్చనీయాంశంగా మారింది. ఐతే ఆధునిక కాలంలో బాగా చదువుకున్న వారు? రాజకీయ వ్యూహాల్లో ఆరితేరిన నేతలు వాస్తు అంటూ ఖరీదైన.. ఆధునిక వసతులతో కూడిన భవనాలను వృధాగా వదిలేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయిఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బాగా చదువుకున్న వారు. విదేశాల్లో వ్యాపారం చేసి వచ్చిన వారు. అలాంటి ఆయన సెంటిమెంట్‌కు ప్రాధాన్యం ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా మంచి మెజార్టీతో గెలిచిన మదన్‌మోహన్‌కు వాస్తు భయం ఉందనే ప్రచారంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యేగా గెలిచిన 8 నెలల్లో ఒక్కసారి కూడా తన క్యాంప్ కార్యాలయంలో అడుగు పెట్టలేదు మదన్‌మోహన్. దీంతో క్యాంప్ కార్యాలయాన్ని ఈ మధ్యనే విద్యుత్ శాఖ డీఈ ఆఫీస్‌కు మార్చారని చెబుతున్నారు.ఇక బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తీరు కూడా చర్చనీయాంశమవుతోంది. ఉమ్మడి జిల్లాలోనే సీనియర్ కాంగ్రెస్ నేతగా సుదర్శన్‌రెడ్డికి మంచి గుర్తింపు ఉంది. పదేళ్ల క్రితం వరకు జిల్లాలో చక్రం తిప్పిన సుదర్శన్‌రెడ్డి మంత్రిగానూ పనిచేశారు. అలాంటి నేత కూడా ఇప్పుడు వాస్తు పేరిట కార్యాలయానికి దూరంగా ఉంటుండటమే చర్చకు తావిస్తోంది. ప్రస్తుతం జిల్లా నుంచి మంత్రివర్గం రేసులో ఉన్న సుదర్శన్‌రెడ్డి?. ఎమ్మెల్యేల కోసం లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాలను వృథాగా వదిలేయడంపై విమర్శలు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సైతం క్యాంపు కార్యాలయం వైపు కన్నెత్తి చూడటం లేదంటున్నారు.మొత్తానికి ముగ్గురు ఎమ్మెల్యేల తీరుపైన పొలిటికల్ సర్కిల్స్‌గా పెద్ద చర్చే జరుగుతోంది. ఎవరి సెంటిమెంట్ వారికి ఉంటుంది? క్యాంపు కార్యాలయాలకు రాకపోయినా, ప్రజలకు అందుబాటులోనే ఉంటున్నారు కదా? అంటూ కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యేలను వెనకేసుకొస్తుంటే? బీఆర్ఎస్ మాత్రం విలువైన భవనాలను గాలికొదిలేయడంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది.

# హెచ్ సీఏలో అంతులేని అవినీతి

హైదరాబాద్: దేశానికి గతంలో అద్భుతమైన క్రికెటర్లను అందించిన హైదరాబాద్..ఇప్పుడు అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారిపోయింది. పరుగులు చేయకపోయినా ఫర్వాలేదు..వికెట్లు తీయకపోయినా నష్టం లేదు, లాబీతో పరిచయాలుండి వాళ్లు అడిగినంత డబ్బిస్తే చాలు ఏ టోర్నీలోనైనా ఆడేయవచ్చు. ప్రతి దానికీ ఓ రేటు ఫిక్స్‌చేసి అమ్మేసుకుంటున్నారనే టాక్ రీసౌండ్ వస్తోంది. ఎవరు ఎక్కువ డబ్బులు ముట్టచెబితే వాళ్లకే అవకాశాలు దక్కుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు ఇదే వ్యవహారంపై దృష్టి సారించిన ఏసీబీ అధికారులు..అవినీతి తీగ లాగే పని ప్రారంభించారు. 2022లో నమోదైన కేసుపై.. ఊఅం కార్యాలయంలో తాజాగా సోదాలు నిర్వహించారు. 2022లో తన క్లబ్ నుండి ఆడించేందుకు ప్లేయర్ నుండి డబ్బులు డిమాండ్ చేశారు..కాంటినెంటల్ క్రికెట్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ పట్టాభి శ్రీనివాస్. అండర్-19 లో ఆడించేందుకు ఓ ప్లేయర్ తండ్రి నుండి..9 లక్షలు లంచం తీసుకున్నారు. అయితే ఇంత మొత్తంలో డబ్బు చెల్లించినా కూడా..తన కుమారుడిని తుది జట్టులో ఆడించకపోవడంతో బాధితుడు తండ్రి..ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో అప్పట్లోనే కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు.. ఆరోపణలు ఎదుర్కొంటున్న పట్టాభి శ్రీనివాస్ నివాసంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో కీలక పత్రాలతో పాటు నగదు కూడా స్వాధీనం చేసుకున్నారు. హెచ్‌సీఏలో నాటి పరిస్థితుల కారణంగా ఈ కేసు ముందుకు సాగలేదు. అయితే గత ఏడాది అధ్యక్ష పదవిలోకి వచ్చిన జగన్ మోహన్ రావ్ నేతృత్వంలో..ఆఫీస్ బ్యారర్స్ అంతా ఒకే మాటపై ఉన్నారు. దీంతో అవినీతి కేసుకు సంబంధించిన ఆధారాలు సేకరించే పనిలో పడ్డారు..ఏసీబీ అధికారులు. ఈ నేపథ్యంలో హెచ్‌సీఏ కార్యాలయానికి వెళ్లిన ఏసీబీ అధికారులకు..అవసరమైన సమాచారం అందించారు సభ్యులు.ఊఅంలో ఆట తక్కువ-అవినీతి ఎక్కువన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతిభకు పాతరేసి నోట్ల కట్టలకు హెచ్‌సీఏ జట్టులోని స్థానాలను అమ్ముకుంటున్న కొందరు చీడ పురుగుల వల్ల..నైపుణ్యాలు గల పేద క్రీడాకారులకు అన్యాయం జరుగుతోంది. డివిజన్ లీగ్‌ల్లో సెంచరీల మోత మోగించినా..పదుల సంఖ్యలో వికెట్లు పడగొట్టినా, సెలెక్షన్స్ దగ్గరికొచ్చే సరికి బేరసారాలు చేస్తున్నారని పలువురు వర్ధమాన క్రికెటర్లు వాపోతున్నారు. ఈ ఆరోపణలపై ఏసీబీ అధికారులు తీగ లాగితే..అవినీతి డొంక కదిలే అవకాశం ఉంది. మరి ప్రభుత్వం ఏం చేయబోతోంది? ఒకప్పుడు దేశానికే నాయకత్వం వహించిన టాప్ క్రికెటర్లను అందించిన ఊఅంను..మళ్లీ గాడిలో పెడుతుందా? చూడాలి.

# మహేశ్ బ్యాంక్ లో ఈడీ రైడ్స్

హైదరాబాద్: హైదరబాద్‌లోని మహేష్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దా సోదాలు చేపట్టారు. బ్యాంకుకు సంబంధించిన ఆరు కీలక ప్రాంతాల్లో ఏక కాలంలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహిస్తున్న ఇళ్లల్లో మహేష్ బ్యాంక్ చైర్మన్ రమేష్ కుమార్, ఎండీ పురుషోత్తం దాస్, సీఈవో, డైరెక్టర్ల ఇళ్లతో పాటు సోలిపురం వెంకట్ రెడ్డి ఇళ్లల్లోనూ ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ల మహేష్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో రూ.300 కోట్ల నిధుల గోల్ మాల్‌పై హైదరాబాద్ సిటీ పోలీసులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ విచారణ ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. అనర్హులకు రుణాలు ఇచ్చి.. హవాలా ద్వారా డబ్బులు మళ్లించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.మహేష్ కోఆపరేటివ్ బ్యాంక్ ఇతర రాష్ట్రాల్లోనూ సేవలు అందిస్తోంది. అయితే అయితే బ్యాంకులో రుణాల వ్యవహారం వివాదాస్పదమవుతోంది. కంపెనీలోని వాటాదారులు ఇతరులతో కుమ్మక్కయి... పెద్ద ఎత్తున రుణాలను అనర్హులకు ఇస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ మేరకు హైదరాబాద్ లో కొంత మంది పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసులు నమోదు చేశారు. ఈ విషయంపై ఈడీ సమాచారం వెళ్లడంతో సోదాలు నిర్వహించారు. మహేష్ బ్యాంక్ వ్యవహారం మొదటి నుంచి వివాదాస్పదంగానే ఉంది. గతంలో ఆ సంస్థ సైబర్ సెక్యూరిటీని పట్టించుకోలేదు. ఈ కారణంగా సైబర్ దాడులు జరిగాయి. నైజీరియా నుంచి సైబర్ దాడులు జరిగి నడబ్బులు ట్రాన్స్ ఫర్ అయ్యాయి. ఆ సమయంలో హైదరాబాద్ సైబర్ పోలీసులు అసలు విషయం తేల్చేశారు. మహేశ్ బ్యాంక్ యాజమాన్యం సైబర్ సెక్యూరిటీపై నిర్లక్ష్యం చేసిందని, అందువల్లే సర్వర్ హ్యాక్ చేసి నగదు పెద్ద ఎత్తున ట్రాన్స్ ఫర్ జరిగిందని దర్యాప్తులో తేలింది. నైజీరియన్ హ్యాకర్లు మొదట బ్యాంకు ఉద్యోగులకు మెయిల్స్, మెస్సెజ్ లు పంపి తరువాత బ్యాంకు సర్వర్ లోకి చొరబడి పలు ఖాతాలకు కొల్లగొట్టిన నగదును ట్రాన్స్ ఫర్ చేశారు. హైదరాబాద్ సైబర్ పోలీసులు నేరుగా ఆర్బీఐ గవర్నర్ కే ఫిర్యాదు చేశారు. సైబర్ సెక్యూరిటీని పట్టించుకోని బ్యాంకు లైసెన్సును రద్దు చేయాలని సైతం ఆర్బీఐకి సూచించారు. అయితే చట్టపరంగా ఒక బ్యాంకు లైసెన్స్ రద్దు చేయడం సాధ్యం కాదని..

మహేశ్ బ్యాంకుకు ఆర్బీఐ భారీ జరిమానా విధించింది. బ్యాంకు నిర్లక్ష్యం కారణంగా డిపాజిటర్లు, ఖాతాదారుల వివరాలతో పాటు బ్యాంకు ఖాతా ఖాళీ అయ్యే అవకాశం ఉందని.. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని గట్టిగా మహేశ్ బ్యాంకు నిర్వాహకులను ఆర్బీఐ మందలించింది. ఆ తర్వాత ఇప్పుడు రుణాల స్కామ్ వెలుగు చూడటం సంచలనంగా మారింది. ఈడీ సోదాలు తర్వాత అసలు విషయం ప్రకటించే అవకాశం ఉంది.

# విపత్తు నిర్వహణ చట్టంలో మార్పులకు కేంద్రం సిద్ధం

న్యూఢిల్లీ: పలు రాష్ట్రాలు భారీ వర్షాలు, వరదలు, కొండ చరియలు విరిగిపడడం లాంటి విపత్తులతో సతమతం అవుతున్నాయి. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్టు 2005లో మార్పులు చేర్పులు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు పార్లమెంట్‌లో బిల్లు కూడా ప్రవేశపెట్టింది. కేంద్రమంత్రి నిత్యానంద్ రాయ్ ఈ బిల్‌ని ప్రవేశపెట్టారు. ఈ బిల్లులో కీలక విషయాలు చేర్చింది కేంద్ర ప్రభుత్వం. రాష్ట్రాలతో పాటు జాతీయస్థాయిలో విపత్తులకు సంబంధించి పూర్తి స్థాయిలో డేటాబేస్‌ని ఏర్పాటు చేయాలని ఇందులో ప్రతిపాదించింది. ఏదైనా విపత్తు సంభవించినప్పుడు తక్షణమే స్పందించేందుకు ఈ డేటాబేస్ ఎంతో ఉపయోగ పడుతుందని వెల్లడించింది. తీసుకోవాల్సిన చర్యలపైనా ఓ అవగాహన వస్తుందని వివరించింది.అంతే కాదు. రాష్ట్రాల రాజధానులతో పాటు కీలకమైన నగరాల్లో ప్రత్యేకంగా అర్బన్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీఏర్పాటు చేయాలనీ ప్రతిపాదించింది. ఈ డేటాబేస్‌లో విపత్తు నిర్వహణకు ఎంత కేటాయించారు..? ఎంత ఖర్చు చేశారు అనే వివరాలతో పాటు ప్రభావాన్ని తగ్గించేందుకు ఎలాంటి ప్రణాళికలు అమలు చేయాలన్నదీ అందులో కనిపిస్తుంది. ప్రస్తుతానికి మొత్తం 7 రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ అన్ని చోట్లా పరిస్థితులు అదుపు తప్పుతున్నాయి. వరదలు రావడం వల్ల జనజీవనం స్తంభించిపోయింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, కేరళలో ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది.

గత 24 గంటల్లో 7 రాష్ట్రాల్లో 32 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగి పడుతున్న ఘటనల్లో 250 మంది చనిపోయారు. ఇప్పటికే కాంగ్రెస్ మోదీ సర్కార్‌పై మండి పడుతోంది. సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది. కేంద్రం దీన్ని తీవ్ర విపత్తుగా పరిగణించి తక్షణమే ఎంపీలంతా రంగంలోకి దిగి ప్రభావిత ప్రాంతాలకు అండగా నిలవాలని స్పష్టం చేసింది

# చెరువులు, నీటి కుంటలపై కలెక్టర్ సమావేశం

సిద్దిపేట: ఎచ్ఎండిఎ పరిధిలోని జిల్లాలో గల మర్కుక్.. ములుగు.. వర్గల్ మండలాల్లో గల చెరువులు కుంటలకు సంబంధించిన భద్రత చర్యల చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు.

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కాన్ఫరెన్స్ హాల్ లో ఆయా మండల రెవెన్యూ, నీటిపారుదల, భూ,సర్వే అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎచ్ఎండిఎ పరిధిలో జిల్లాలోని 3మండలాల్లో మొత్తం చెరువులు, కుంటలను సర్వే అధికారులు భూ-విస్తీర్ణం రికార్డులను పరిశీలించి మ్యాప్ లను సిద్ధం చెయ్యాలి. మండల రెవెన్యూ, భూ,సర్వే, నీటిపారుదల శాఖ అధికారులు ఆయా చెరువులు, కుంటల ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి. ఆయా గ్రామా పంచాయతీలలో వాటి భూ సర్వే మ్యాప్, సర్వే నంబర్ లను గోడపై అతికించాలి. ఎచ్ఎండిఎ అధికారుల మార్గదర్శకాల ప్రకారం ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి వాటి భద్రత చర్యల గుర్చి చర్చించాలని అదికారులకు తెలిపారు. అందరు అదికారులు సమన్వయంతో ఈ భద్రత చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డిఓ బన్సీలాల్, ఎడి సర్వేలాండ్ వినయ్ కూమార్, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, ఆయా మండల తహసీల్దార్లు, సర్వేయర్లు, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీరజ్ చోప్రా స్వర్ణం గెలిస్తే, అందరికీ ఫ్రీగా వీసాలు..

పారిస్ ఒలింపిక్స్‌లో ఇప్పటి వరకు భారత్ గోల్డ్ మెడల్ గెలవలేదు. అయితే నీరజ్ చోప్రా బంగారు పతకం సాధిస్తాడని భారీ అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అట్లీస్ అనే స్టార్టప్ కంపెనీ సీఈఓ మోహక్ నహ్తా ఓ బంపరాఫర్ అనౌన్స్ చేశారు.
నీరజ్ చోప్రా బంగారు పతకం గెలిస్తే, కస్టమర్లకు ఒకరోజు వీసాలు ఫ్రీగా అందిస్తామని ప్రకటించారు. అంటే ఆ రోజు అన్ని దేశాలకు వీసా ఖర్చును కంపెనీ భరిస్తుందని తెలిపారు.
ముందు ఈ విషయాన్ని మోహక్ లింక్డ్ఇన్‌లో పోస్ట్ చేశారు. తర్వాత మరిన్ని వివరాలతో మరో పోస్ట్ షేర్ చేశారు. 'నీరజ్ చోప్రా స్వర్ణం గెలిస్తే అందరికీ ఉచితంగా వీసా ఇస్తామని జులై 30న ప్రామిస్ చేశాం. మీలో చాలా మంది వివరాలు అడిగారు కాబట్టి, ఈ ఆఫర్‌కి సంబంధించిన పూర్తి వివరాలు అందిస్తున్నాను. నీరజ్ చోప్రా ఆగస్టు 8న ఒలింపిక్స్ బరిలో దిగుతాడు. అతను బంగారం పతకం గెలిస్తే, మేము ఒక రోజు మొత్తం వినియోగదారులందరికీ వీసా ఉచితంగా అందిస్తాం.' అని వివరించారు.

ఎలాంటి ఖర్చు లేదు

మరో పోస్ట్‌లో మోహక్ ఈ ఆఫర్ లాజిస్టిక్స్ వివరించారు. వీసా కోసం వినియోగదారులు ఏమీ ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. అన్ని దేశాలకు వీసా పొందవచ్చు. అయితే ఆఫర్‌ను పొందేందుకు కొన్ని స్టెప్స్ ఫాలో అవ్వాలని ఆయన సూచించారు. కస్టమర్లు కామెంట్ సెక్షన్‌లో ఇమెయిల్ అడ్రస్ పోస్ట్ చేయాలి. కంపెనీ ఫ్రీ వీసా క్రెడిట్‌తో యూజర్ తరఫున అకౌంట్ ఓపెన్ చేస్తుంది.

నెటిజన్ల రియాక్షన్

మోహక్ లింక్డ్ఇన్ పోస్ట్‌కి 1,100కి పైగా రియాక్షన్స్ వచ్చాయి. చాలా మంది ఈ ఆఫర్‌ను ప్రశంసించారు. 'వావ్, ఇంప్రెసివ్! గో ఇండియా, కేవలం ఒక గోల్డ్‌తో సరిపెట్టుకోవద్దు.' అని ఒక వ్యక్తి కామెంట్ చేశారు. 'మీ వైపు నుంచి లవ్లీ జెస్టర్. నాకు చాలా ఆసక్తిగా ఉంది. కామెంట్స్ సెక్షన్‌లో కాకుండా మెయిల్ ఐడీని యాడ్




చేయడానికి ఒక గూగుల్ ఫామ్ క్రియేట్ చేస్తే బాగుంటుంది.' అని మరొకరు సూచించారు.

'అద్భుతమైన ఇనిషియేటివ్ మోహక్, ఒలింపిక్ గోల్డ్ మెడల్ ఆశిస్తున్న నీరజ్, అతని అభిమానులకు మంచి ప్రోత్సాహం.' అని ఓ లింక్డ్ఇన్ యూజర్ కామెంట్ రాశారు. మరో వ్యక్తి, 'గ్రేట్ జెస్చర్ మోహక్. నీరజ్ గోల్డ్ సాధించడం చాలా గొప్ప అనుభూతి. ఇది మనందరినీ గర్వించేలా చేస్తుంది. అతను గోల్డ్ సాధించడమే కాకుండా తన రికార్డును కూడా బద్దలు కొడతాడని నా గట్ ఫీలింగ్. భారతదేశం సృష్టించిన అత్యుత్తమ అథ్లెట్ నీరజ్, అతన్ని చూసి గర్విస్తున్నాను.' అని తెలిపాడు.

యూఎస్ కంపెనీ

అట్లీస్ కంపెనీ 2020లో శాన్ ఫ్రాన్సిస్కోలో ప్రారంభమైంది. ఈ సంస్థ తమ వినియోగదారులకు వీసా అప్లికేషన్ ప్రాసెస్ సింప్లిఫై చేస్తుంది. ఈ స్టార్టప్ కంపెనీకి అమెరికాతో పాటు ఇండియాలోని ముంబై, గురుగ్రామ్‌లో బ్రాంచ్‌లు ఉన్నాయి.

# ధోని కోసం సీఎస్కే ప్లాన్.. వ్యతిరేకించిన కావ్యా!.. అలాంటి వాళ్లు..

ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 మెగా వేలం నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్కే) చేసిన ప్రతిపాదనను.. సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్యా మారన్ తీవ్రంగా వ్యతిరేకించినట్లు సమాచారం. పాత నిబంధనలు మళ్లీ ప్రవేశపెట్టి.. మహేంద్ర సింగ్ ధోని వంటి దిగ్గజాలను అవమానపరచడం సరికాదని ఆమె చెన్నై ఫ్రాంఛైజీకి కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాగా 2008లో ఐపీఎల్ ప్రారంభమైన నాటి నుంచి టీమిండియా లెజెండరీ కెప్టెన్ ధోని సీఎస్కేతోనే కొనసాగుతున్న విషయం తెలిసిందే.
ఇప్పటికే చెన్నైని అత్యధికంగా ఐదుసార్లు చాంపియన్‌గా నిలిపి.. సీఎస్కేకు పర్యాయపదంగా మారిపోయాడు ఈ మిస్టర్ కూల్. అయితే, ఐపీఎల్-2024లో రుతురాజ్ గైక్వాడ్‌ను తన వారసుడిగా ఎంపిక చేసుకున్న 43 ఏళ్ల ధోని.. వికెట్ కీపర్ బ్యాటర్‌గా మాత్రమే జట్టులో కొనసాగాడు. అవసరమైనపుడు రుతుకు సూచనలు, సలహాలు ఇస్తూ జట్టును ముందుకు నడిపించడంలో సహాయపడ్డాడు.

నలుగురికే అవకాశం?

అయితే, వయసు, ఫిట్‌నెస్ కారణాల దృష్ట్యా ధోని వచ్చే ఏడాది ఆటగాడిగా కొనసాగే అవకాశం లేదని వార్తలు వినిపిస్తున్నాయి. కానీ జట్టుకు వెన్నెముక అయిన ధోనిని ఇప్పుడే వదులుకునేందుకు సీఎస్కే సిద్ధంగా లేదని.. ధోని కూడా మరో ఏడాది పాటు ఫ్రాంఛైజీతో కొనసాగాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే, మెగా వేలం నేపథ్యంలో కేవలం నలుగురు ఆటగాళ్లనే రిటైన్ చేసుకునే అవకాశం ఉందన్న వార్తల నడుమ.. రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజా, శివం దూబే, మతీశ పతిరానా కోసం ధోని తన స్థానాన్ని త్యాగం చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. అదే జరిగితే.. ఒకవేళ ధోని ఇంకా ఐపీఎల్‌లో ఆటగాడిగా కొనసాగాలనుకుంటే వేలంలోకి రావాల్సి ఉంటుంది. అయితే, సీఎస్కే యాజమాన్యం ఇందుకు ఇష్టపడటం లేదట. ఈ నేపథ్యంలో జూలై 31న భారత క్రికెట్ నియంత్రణ మండలి అధికారులతో భేటీ సందర్భంగా ఆసక్తికర చర్చ లేవలెత్తినట్లు సమాచారం. ధోని కోసం పాత రూల్‌ను తిరిగి తీసుకురావాలని కోరినట్లు సమాచారం. అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా ధోని



ఇందులో భాగంగా ధోనిని అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా గుర్తించాలని బీసీసీఐకి విన్నవించినట్లు తెలుస్తోంది. కాగా ఓ క్రికెటర్.. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయి ఐదు లేదంటే అంతకంటే ఎక్కువ ఏళ్లు గడిస్తే అతడిని అన్‌క్యాప్డ్ ప్లేయర్ కేటగిరీలోకి తీసుకోవచ్చని.. 2008- 2021 వరకు ఐపీఎల్‌లో నిబంధన ఉండేది. ఈ రూల్‌ను తిరిగి తీసుకువస్తే.. ధోనిని ఆ విభాగంలో ఆటగాడిగా చేర్చి.. అన్‌క్యాప్డ్‌ప్లేయర్‌గా రిటైన్ చేసుకోవాలని సీఎస్కే తమ అభిప్రాయాన్ని సమావేశంలో చెప్పినట్లు తెలుస్తోంది.

అలా చేస్తే అవమానించినట్లే

ఇందుకు స్పందించిన సన్‌రైజర్స్ ఓనర్ కావ్యా మారన్.. సీఎస్కే ప్రపోజల్‌ను తీవ్రంగా వ్యతిరేకించినట్లు సమాచారం. "అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో ఘనతలు సాధించిన ఆటగాళ్ల పట్ల ఇలా వ్యవహరించడం సరికాదు. ఇలా చేస్తే వారి విలువను తగ్గించినట్లే అవుతుంది. అలా కాదని.. అన్‌క్యాప్డ్ ప్లేయర్ కోటాలో ఇలాంటి వాళ్లను రిటైన్ చేసుకుంటే వారికి చెల్లించే మొత్తం మిగతా వాళ్లకు వేలంలో లభించే కంటే కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇలాంటి పాత నిబంధనలు తిరిగి తీసుకురావాల్సిన అవసరం లేదు. ధోని ఐపీఎల్-2025 మెగా వేలంలోకి వస్తేనే మంచిది" అని కావ్యా మారన్ అన్నట్లు ఈఎస్‌పీఎన్‌క్రిక్‌ఇన్ఫో పేర్కొంది.

# చేతికి నల్ల బ్యాడ్జి ధరించిన టీమిండియా ప్లేయర్స్.. అసలేమైంది..!

మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా కొలంబో వేదికగా శ్రీలంక, భారత్‌లు తొలి వన్డేలో తలపడుతున్నాయి. 2023 ప్రపంచ కప్ ఫైనల్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి మొదటిసారి వన్డే క్రికెట్ ఆడనుండటం మ్యాచ్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచింది.
మ్యాచ్‌లో భాగంగా శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దీంతో టీమిండియా బౌలింగ్‌కు సిద్ధమైంది. అయితే, ఫీల్డింగ్‌కు వచ్చింది టీమిండియా ప్లేయర్స్ అంతా తమ చేతులకు నల్ల రిబ్బన్ బ్యాండ్స్ కట్టుకుని కనిపించారు. మరి టీమిండియా ప్లేయర్స్ ఎందుకిలా నల్ల బ్యాండ్ ధరించారో తెలుసుకుందాం. జులై 31వ తేదీన భారత మాజీ క్రికెటర్ అన్షుమాన్ గైక్వాడ్ కన్నుమూశారు. బ్లడ్ క్యాన్సర్‌తో సుధీర్ఘ కాలం పోరాటం చేసిన ఆయన.. 71 ఏళ్ల వయసులో బుధవారం నాడు తుదిశ్వాస విడిచారు. ఆయనకు నివాళులర్పించేందుకు భారత క్రికెట్ ప్లేయర్స్ తమ చేతికి నల్ల బ్యాండ్‌లు ధరించారు. గైక్వాడ్ భారత జట్టు సెలెక్టర్‌గా జట్టు కోచ్‌గా కూడా పని చేశారు. అంతకు ముందు ఆయన టీమిండియా తరఫున 40 టెస్ట్ మ్యాచ్‌లు, 15 వన్డేలు ఆడారు. గైక్వాడ్ టెస్టుల్లో 1985 పరుగులు, వన్డేల్లో 266 పరుగులు చేశారు. అన్షుమాన్ గైక్వాడ్ మృతిపై టీమిండియా ప్లేయర్స్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని కెప్టెన్ రోహిత్ శర్మ అన్నారు. ఆయనతో కొంత సాన్నిహిత్యం ఉందని.. బీసీసీఐ అవార్డ్స్ సమయంలో గైక్వాడ్‌తో మాట్లాడటం తన అదృష్టంగా పేర్కొన్నాడు రోహిత్ శర్మ. అన్షుమాన్ గైక్వాడ్‌తో మాట్లాడం ద్వారా ఆట గురించి చాలా విషయాలు తెలుసుకున్నానని




చెప్పుకొచ్చాడు. గైక్వాడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని రోహిత్ పేర్కొన్నాడు.
ఇక తొలి వన్డే విషయానికి వస్తే.. టాస్ గెలిచిన శ్రీలంక మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. టీమిండియా నుంచి సిరాజ్ తొలి ఓవర్ బౌలింగ్‌తో స్టార్ట్ చేశారు.

ప్లేయర్స్..

భారత్: రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయాస్ అయ్యర్, కెఎల్ రాహుల్, వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్.
శ్రీలంక: పాతుమ్ నిస్సాంక, అవిష్క ఫెర్నాండో, కుసల్ మెండిస్ , సదీర సమరవిక్రమ, చరిత్ అసలంక, జనిత్ లియానాగే, వనిందు హసరంగా, దునిత్ వెల్లలాగే, అసిత ఫెర్నాండో, అకిలా దనంజయ, మొహమ్మద్ షిరాజ్.

# మరో పతకానికి చేరువలో మను భాకర్..

భారత స్టార్ షూటర్ మను భాకర్ తన అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తుంది. శుక్రవారం మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో ఫైనల్‌కు అర్హత సాధించింది. మను క్వాలిఫికేషన్ రౌండ్‌లో రెండో స్థానంలో నిలిచింది. మరో భారత క్రీడాకారిణి ఇషా సింగ్ ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయింది. ఇషా క్వాలిఫికేషన్‌లో 18వ స్థానంలో నిలిచింది.

**మను వరుసగా మూడో ఈవెంట్ ఫైనల్‌లో..**

మను భాకర్.. వరుసగా మూడో ఈవెంట్ ఫైనల్‌కు అర్హత సాధించింది. అంతకుముందు.. మను భాకర్, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి ఫైనల్స్‌కు చేరుకుంది. రెండింటిలోనూ కాంస్య పతకం సాధించింది. కాగా.. తాజాగా 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్?లో ఫైనల్?కు చేరింది. ఈ క్రమంలో మను హ్యాట్రిక్ పతకాలు సాధించే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే.. ఒక ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయురాలు మను భాకర్. మను రేపు (శనివారం) 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో ఫైనల్ ఆడనుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభం కానుంది.



మను భాకర్ ప్రెసిషన్ రౌండ్‌లో 294.. ర్యాపిడ్ రౌండ్‌లో 296 పరుగులు చేసింది. మొత్తం స్కోరు 590 చేసింది. హంగరీకి చెందిన మేజర్ వెరోనికా మొదటి స్థానంలో నిలిచింది. ఆమె ప్రెసిషన్ రౌండ్‌లో 294, ర్యాపిడ్ రౌండ్‌లో 298 పరుగులు చేసింది. వెరోనికా మొత్తం స్కోరు 592. ప్రీ సీజన్ రౌండ్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన ఫ్రాన్స్‌కు చెందిన వెరోనికా.. కెమిల్లె జెడ్రెజెవ్స్కీలు కూడా మను మాదిరిగానే 294 పాయింట్లు సాధించారు. అయితే ఇద్దరూ %ు% (లక్ష్యం మధ్యలో) ఎక్కువ కొట్టడం ద్వారా మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు.

# మహిళల పోటీల్లో పురుషులా?

అల్జీరియా, తైవాన్ బాక్సర్లపై వివాదం

విల్లేపింటే (ఫ్రాన్స్): ఒలింపిక్స్‌లో ఇద్దరు మహిళా బాక్సర్లపై తీవ్రమైన చర్చ నడుస్తోంది. అల్జీరియాకు చెందిన ఇమేని ఖెలీఫ్ (25), తైవాన్‌కు చెందిన లిన్ యు టింగ్ (28) మహిళా బాక్సర్లు కాదన్న వాదన బలంగా వినిపిస్తోంది.
గురువారం రాత్రి ఖెలీఫతో మహిళల 66 కి. విభాగం బౌట్ నుంచి ఇటలీ బాక్సర్ యాంజెలా అనూహ్యంగా వైదొలగింది. తొలి రౌండ్ 46 సె. ఆట తర్వాత ఖెలీఫ్ పంచ్‌లకు విలవిలలాడిన యాంజెలా బాధను తట్టుకోలేక విరమించుకుంది.
అయితే ఖెలీఫను చూసిన వారంతా ఆమె..పురుష బాక్సరని అభిప్రాయపడ్డారు. ఖెలీఫ్ పంచ్‌లకు భయపడి బౌట్ నుంచి యాంజెలా వైదొలగిందని ఆమె పట్ల సానుభూతి ప్రకటిస్తున్నారు. ఖెలీఫలో టెస్టోస్టెరోన్ స్థాయిలు అధికంగా ఉన్నాయనే వాదనలనూ వారు గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మహిళల పోటీలకు ఖెలీఫను ఎలా



అనుమతించారని ఐఓసీని వారు నిలదీస్తున్నారు. పైగా..గత ఏడాది ఢిల్లీ వేదికగా అంతర్జాతీయ బాక్సింగ్ సంఘం (ఐబీఏ) నిర్వహించిన వరల్డ్ మహిళా బాక్సింగ్ చాంపియన్‌షిప సందర్భంగా ఇమేని, లిన్ యు అనర్హత వేటుకు గురవడాన్ని వారు ప్రస్తావిస్తున్నారు.

# పారిస్ ఒలింపిక్స్: ఇవాళ భారత్ షెడ్యూల్ ఇదే..

పారిస్ ఒలింపిక్స్‌లో ఆగస్టు 1 నాటికి భారత్‌కు మూడు కాంస్య పతకాలు వచ్చాయి.
ఆరవ రోజు (ఆగస్టు 1)న భారత షూటర్ స్వప్నిల్ కుసాలె 50మీ. రైఫిల్ త్రీ పొజిషన్ విభాగంలో కాంస్య పతకం సాధించాడు.
ఏడవ రోజు అంటే ఆగస్టు 2న భారతీయులు పాల్గొంటున్నవాటిలో మెడల్ ఈవెంట్లు లేవు. అయితే చాలా మంది భారతీయ క్రీడాకారులు వివిధ ఈవెంట్‌లలో తమ ప్రతిభను చాటుతున్నారు. షూటింగ్‌లో మను భాకర్ మరోసారి 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో పాల్గొననున్నారు.
ఇషా సింగ్ కూడా క్వాలిఫికేషన్ రౌండ్‌లో పోటీపడనున్నారు.
ఇవాళ భారతీయులు పోటీపడే ఈవెంట్ల షెడ్యూల్

గోల్ఫ్
పురుషుల వ్యక్తిగత (స్ట్రోక్ ప్లే (రెండవ రౌండ్): శుభంకర్ శర్మ, గగన్‌జీత్ భుల్లర్
సమయం: మధ్యాహ్నం 12:30

షూటింగ్
మహిళల 25 మీటర్ల పిస్టల్ (క్వాలిఫికేషన్): ఇషా సింగ్, మను భాకర్
సమయం: మధ్యాహ్నం 12.30
పురుషుల స్కీట్ (క్వాలిఫికేషన్): అనంత్‌జీత్ సింగ్
సమయం: మధ్యాహ్నం 1.00

ఆర్చరీ
మిక్స్‌డ్ టీమ్ (ప్రీక్వార్టర్స్): ధీరజ్, అంకిత
సమయం: మధ్యాహ్నం 1.19

రోయింగ్
పురుషుల సింగిల్ స్కల్స్ ఫైనల్ (ఫైనల్ %ణ%): బల్‌రాజ్ పన్వర్
సమయం: మధ్యాహ్నం 1.48

జూడో
మహిళల 78 కేజీలు (ఎలిమినేషన్ రౌండ్ 32): తులికా మాన్ %జం% ఇడాలిస్ ఓర్టిజ్
సమయం: మధ్యాహ్నం 2.12



సెయిలింగ్
మహిళల డింగీ (రేస్-3): నేత్ర కుమనన్
మధ్యాహ్నం: 3.45
మహిళల డింగీ (రేస్-4): నేత్ర కుమనన్
సమయం: సాయంత్రం 4.53
పురుషుల డింగీ (రేస్-3): విష్ణు శరవణన్
సమయం: సాయంత్రం 7.05
పురుషుల డింగీ (రేస్- 4): విష్ణు శరవణన్
సమయం: రాత్రి 8.15

హాకీ
పురుషుల టోర్నమెంట్ (గ్రూప్ స్టేజ్): భారత్ %జం% ఆస్ట్రేలియా
సమయం: సాయంత్రం 4.45

బ్యాడ్మింటన్
పురుషుల సింగిల్స్ (క్వార్టర్ ఫైనల్స్): లక్ష్య సేన్
సమయం: సాయంత్రం 6:30

అథ్లెటిక్స్
మహిళల 5,000 మీటర్లు: అంకిత ధ్యాని
సమయం: రాత్రి 9.40
మహిళల 5,000 మీటర్లు: పారుల్ చౌదరి
సమయం: రాత్రి 10.06
పురుషుల షాట్‌పుట్ (క్వాలిఫికేషన్): తేజిందర్‌పాల్ సింగ్ తూర్
సమయం: రాత్రి 11.40

# జైషా పర్మిషన్‌తో పీసీబీకి రూ. 586 కోట్లు..

పాకిస్థాన్‌లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి వరుసగా వస్తున్నాయి. ఈ టోర్నమెంట్ పాకిస్తాన్‌లో ఫిబ్రవరి-మార్చి 2025లో నిర్వహించనున్నారు. ఇందులో 8 జట్లు పాల్గొంటాయి. ప్రస్తుతం ఇందులో టీమ్ ఇండియా భాగస్వామ్యమే అతిపెద్ద అడ్డంకి. ఎందుకంటే, భారత జట్టు పాకిస్థాన్ వెళ్లే అవకాశాలు తక్కువ. దీనికి సంబంధించి పాకిస్థాన్‌లో నిరంతరం కలకలం చెలరేగుతోంది. జట్టును పంపాలని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి జై షాకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇది జరుగుతుందా లేదా అనేది రాబోయే కాలంలో మాత్రమే తేలిపోతుంది. అయితే, ప్రస్తుతం జై షా టోర్నమెంట్ నిర్వహణ కోసం పాకిస్తాన్‌కు 70 మిలియన్ డాలర్ల బడ్జెట్‌ను అంటే 586 కోట్ల రూపాయలను పాస్ చేశాడు. అయితే, టోర్నమెంట్ మొత్తం పాకిస్థాన్‌లో మాత్రమే నిర్వహించబడుతుందని దీని నుంచి కూడా స్పష్టంగా తేలడంలేదు. జై షా నిర్ణయం తర్వాత బడ్జెట్ ఆమోదం..
ఇటీవల, కొలంబోలో ఐసీసీ బోర్డు సమావేశం జరిగింది. ఇందులో బీసీసీఐ సెక్రటరీ జై షాతో సహా సభ్య క్రికెట్ బోర్డు అధికారులందరూ పాల్గొన్నారు. ఈ సమావేశంలో, ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన బడ్జెట్‌ను పీసీబీ సమర్పించింది. దానిని ఆమోదించాల్సి ఉంది. బీసీసీఐ బాస్ జై షా సంతకం చేసిన ఈ బడ్జెట్ ఆమోదం పొందిందని ఇప్పుడు పీటీఐ నివేదిక పేర్కొంది. నిజానికి, ఏ టోర్నమెంట్‌కైనా బడ్జెట్‌కు తుది ఆమోదం ఇచ్చే ICC అత్యంత శక్తివంతమైన ఫైనాన్స్, కమర్షియల్ కమిటీకి జే షా చైర్మన్‌గా ఉన్నాడు. పాకిస్థాన్‌కి ఇప్పటికీ చేదువార్త.. ఈ బడ్జెట్‌ను పీసీబీ, ఐసీసీ ఆర్థిక శాఖ టోర్నమెంట్ కోసం బడ్జెట్ తయారు చేసిందని, దీనిని జై షా కమిటీ పరిశీలించి ఆమోదించిందని నివేదికలో తెలిపారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 **SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**